


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 222 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 20 డిసెంబర్ 2025 | వెల : 4/-




## బంగ్లాదేశ్‌లో అదుపు తప్పుతున్న పరిస్థితులు

- తమ పౌరులకు అలర్ట్ జారీ చేసిన అమెరికా
- ఇంక్విలాబ్ మంచ్ నేత హాదీ మృతితో బంగ్లాదేశ్‌లో హింస
- భారత వ్యతిరేకిగా ముద్రపడ్డ హాదీ
- తమ పౌరులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన అమెరికా
- బ్రిటన్ కూడా ట్రావెల్ అడ్వైజరీ జారీ
- శనివారం జరగనున్న హాదీ అంత్యక్రియలు, భారీగా ట్రాఫిక్ జామ్ అవకాశం
- దేశంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితి

## టీ పార్టీలో సరదా ముచ్చట్లు

- వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను
- మోదీ సహా ఎంపీలతో ప్రియాంక గాంధీ చర్చ
- సమావేశాలు ముగిసిన అనంతరం ఎంపీలకు స్పీకర్ తేనీటి విందు
- ఆ మూలిక వల్ల తనకు అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయన్న ప్రియాంక
- వీబీ-జీ రామ్ జీ బిల్లును అర్ధరాత్రి ఆమోదించడంపై ఎంపీల ప్రశ్న
- ప్రతిపక్షాల గొంతులు అణిసిపోవద్దని తాను కోరుకున్నానని మోదీ సరదా వ్యాఖ్య





## ఈడీ దూకుడు

- బెట్టింగ్ యాప్స్ కేసు... క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ
- అక్రమ బెట్టింగ్ యాప్ కేసులో పలువురు ప్రముఖుల ఆస్తులు జప్తు
- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ
- నటుడు సోనూ సూద్, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులు కూడా సీజ్
- రూ.1000 కోట్లకు పైగా విలువైన 1lbet మనీలాండరింగ్ కేసులో చర్యలు

# ప్లాన్ బీ దిశగా కాంగ్రెస్ అడుగులు

- మూడు విడతల్లో 12వేల 726 స్థానాలకు ఎన్నికలు జరిగాయి
- ఈ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ గట్టి నమ్మకం పెట్టుకుంది
- కచ్చితంగా పంచాయతీల్లో వార్వన్సైడే అని డిసైడ్అయిపోయింది
- 90 శాతానికి పైగా పంచాయతీల్లో పాగా వేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లింది
- మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేశాకే ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నారట
- ముఖ్యంగా వృద్ధులకు అందజేసే పెన్షన్ పెంపు, రైతు భరోసా నిధులను మరోసారి విడుదల చేసిన తర్వాత ఎన్నికలకు వెళ్తే బాగుంటుందనే ఆలోచన చేస్తున్నారట
- ఈలోగా అర్బన్ ప్రాంతానికి సంబంధించిన మున్సిపల్ ఎన్నికలను పూర్తిచేయాలని ఆలోచనలో ఉందట



హైదరాబాద్

ప్రభుత్వంలో ఉన్నాం..పైగా జూబ్లీహిల్స్ బైఎలక్షన్‌లో గెలిచాం. ఇదే మంచి మూమెంట్ అంటూ ఎట్టకేలకు అన్ని అడ్డంకులు దాటుకుని.. పంచాయతీ పోల్స్ పెట్టింది కాంగ్రెస్ సర్కార్. మూడు విడతల్లో 12వేల 726 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ గట్టి నమ్మకం పెట్టుకుంది. కచ్చితంగా పంచాయతీల్లో వార్వన్సైడే అని డిసైడ్అయిపోయింది. 90 శాతానికి పైగా పంచాయతీల్లో పాగా వేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లింది.సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలంతా పంచాయతీ సమరంలోనే మునిగిపోయారు. మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ సానుభూతి పరులు గెలిస్తే కలిగే లాభాలను నేతలకు వివరించారు. సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటితే.. - మిగతా3లో



## ప్రజావాణి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్

- మల్లు భట్టి విక్రమార్క
- బేగంపేట ప్రజాభవన్‌లో రాష్ట్రస్థాయి ప్రజావాణి రెండో వార్షికోత్సవం
- ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయమన్న మల్లు భట్టి విక్రమార్క
- ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శ

హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బేగంపేటలోని ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ప్రజావాణి రెండో వార్షికోత్సవానికి - మిగతా3లో

## తెలంగాణలో మావోయిస్టు పార్టీకి బిగ్ షాక్

- డీజీపీ ఎదుట లొంగిపోయిన 41 మంది మావోయిస్టులు
- కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రగుళ్ల రవి లొంగుబాటు
- ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యుల లొంగుబాటు
- మావోయిస్టుల వద్ద 24 తుపాకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు



హైదరాబాద్

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 41 మంది మావోయిస్టులు లొంగిపోయారు. అందులో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రగుళ్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు ఉన్నారు. మావోయిస్టుల నుంచి పోలీసులు 24 తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. వివిధ దళాల్లో పనిచేస్తున్న మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు తెలంగాణకు చెందిన వారు కామారెడ్డి జిల్లా వాసి ఎర్రగొల్ల రవి అలియాస్ సంతోష్, మంచిర్యాలకు చెందిన కనికారపు ప్రభంజన్ కాగా మిగతా వాళ్లు ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారని - మిగతా3లో



## తమిళనాడులో ముసాయిదా 'సర్' ఓటర్ల జాబితా ప్రచురణ..

- 97 లక్షల మంది ఓటర్లు తొలగింపు
- 66,44,881 మంది ఓటర్లు బదిలీ
- 3,39,278 మంది ఓటర్లు పలు ప్రదేశాల్లో నమోదు
- 26,94,672 మంది ఓటర్లు మరణించినట్లుగా జాబితా

## అలాంటి ఒప్పందమేదీ జరగలేదు

- నాకు తెలిసినంతవరకు పార్టీ అధిష్ఠానం నాకే అనుకూలంగా ఉంది
- సీఎం పదవిని ఇద్దరు వ్యక్తులు 2.5 ఏళ్ల చొప్పున పంచుకోవాలనే ఒప్పందమేదీ జరగలేదు'
- కర్ణాటకలో సీఎం మార్పుపై సిద్ధరామయ్య

# మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్

- నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరం
- రామోజీ ఫిల్మ్‌సిటీకి రాష్ట్రపతి
- పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ నేషనల్ కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ప్రెసిడెంట్
- లక్ష్యాలు సాధించే దిశగా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఉండాలి
- పబ్లిక్ సర్వీస్ కమిషన్ల విషయంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు
- 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది



హైదరాబాద్

పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ ఛైర్‌పర్సన్ల సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. నియామకాల విషయంలో సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయన్నారు. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైందని చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ల విషయంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని వివరించారు. లక్ష్యాలు సాధించే దిశగా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఉండాలని సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కారం అవసరమని రాష్ట్రపతి అభిప్రాయ పడ్డారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్స్ ఛైర్‌పర్సన్ల నేషనల్ కాన్ఫరెన్స్ జరుగుతోంది. ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సందర్భంగా మాట్లాడారు. భారత వృద్ధిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, పారదర్శక ఉద్యోగ భర్తీ విధానాల ద్వారా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశంలోనే అత్యంత నమ్మకమైన - మిగతా3లో

# టీ పార్టీలో సరదా ముచ్చట్లు



వయనాడ్ అడవులలో లభించే ఒక మూలికను తాను వాడుతున్నానని, దానివల్ల తన అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పీకర్ ఓం బిర్లా, పలువురు కేంద్ర మంత్రులతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. డిసెంబర్ 1న ప్రారంభమై 19 రోజుల పాటు సాగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వాడీవేడి చర్చలు, విపక్షాల ఆందోళనలతో హోరెత్తాయి. ఈ సమావేశాలు ముగిసిన అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంపీలకు తేనీటి విందు ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, పలువురు అఖిలపక్ష ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక వయనాడ్ మూలికల గురించి మాట్లాడారు.

ఆమె ఇంకా మాట్లాడుతూ, ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే వికసిత్ భారత్ గ్యారెంటీ పర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ–జీ రామ్ జీ) బిల్లును గురువారం అర్ధరాత్రి ఆమోదించిన విషయంపై అఖిలపక్ష ఎంపీలు ప్రధానితో చర్చించారు. అర్ధరాత్రి చట్టాన్ని ఆమోదించడం ఆదర్శవంతంగా ఉండదని, కాబట్టి శీతాకాల సమావేశాలను పొడిగించి ఉండాల్సిందని ప్రధానమంత్రితో అన్నారు. అయితే ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తరుచూ నిరసనలు చేపట్టడం వల్ల పార్లమెంట్ సమావేశాల్లో అంతరాయాలు ఏర్పడ్డాయని, అరిచి అరిచి వారి గొంతులు అలసిపోవద్దని తాను కోరుకుంటున్నానని మోదీ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో అక్కడున్న వారంతా చిరునవ్వులు చిందించారు.

శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి

**విపక్షాల హాజరుకు కారణం ఏమిటంటే?**

విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

## మహిళా న్యాయవాదిపై పోలీస్ స్టేషన్‌లో లైంగిక వేధింపులు..

# సీసీటీవీ ఫుటేజ్ కోరిన సుప్రీంకోర్టు



లక్నో: ఒక క్లయింట్‌కు సహాయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన మహిళా న్యాయవాదిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఆమెను శారీరకంగా హింసించడంతో పాటు లైంగికంగా వేధించారు. ఆ మహిళా లాయర్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో ఆ పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను అత్యున్నత న్యాయస్థానం కోరింది. డిసెంబర్ 3న అర్ధరాత్రి దాటిన తర్వాత మహిళా న్యాయవాది ఒక క్లయింట్‌కు సహాయంగా ఉత్తరప్రదేశ్ నోయిడా సెక్టార్ 126లోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. తీవ్రంగా గాయపడిన క్లయింట్ వినయ్ సింఘాల్ ఫిర్యాదుపై తప్పనిసరిగా ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ఆమె పట్టుబట్టింది. కాగా, ఆ సమయంలో డ్యూటీలో ఉన్న స్టేషన్ హౌస్ ఆఫీసర్‌తో పాటు పోలీసులు ఆ మహిళా న్యాయవాదిని అక్రమంగా నిర్బంధించారు. అర్ధరాత్రి 12.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆమెను శారీరకంగా హింసించారు. లైంగికంగా వేధించారు. మహిళా లాయర్ ధరించిన నల్లకోటును చించారు. రహస్య వీడియో రికార్డర్ కోసం ఆమె దుస్తులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తన శరీరాన్ని తాకి అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఆమె ఆరోపించింది. అంతేగాక ఆ మహిళా లాయర్ మెడపై పోలీస్ అధికారి పిస్టల్ ఉంచాడు. ఆమె మొబైల్ ఫోన్ పాస్‌వర్డ్ చెప్పాలని బలవంతం చేశాడు. లేకపోతే 'నకిలీ ఎన్‌కౌంటర్'లో చంపుతానని బెదిరించాడు. మహిళా న్యాయవాది, క్లయింట్ మొబైల్స్ ఫోన్స్‌లో రికార్డ్ చేసిన వీడియో ఆధారాలను బలవంతంగా పోలీసులు డిలీట్ చేసినట్లు ఆమె పేర్కొంది. మరోవైపు సుమారు 14 గంటల పాటు పోలీస్ స్టేషన్‌లో చిత్రహింసలు, లైంగిక వేధింపులు అనుభవించిన ఆ మహిళా న్యాయవాది సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తన ప్రాణానికి, స్వేచ్ఛకు ముప్పు వాటిల్లినట్లు ఆరోపించింది. ఈ విషయంలో కోర్టు ప్రత్యేక జోక్యాన్ని కోరింది. కాగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. సెక్టార్ 126 నోయిడా పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజ్‌ను జనవరి 7 లోపు సీల్డ్ కవర్‌లో అందజేయాలని ఆదేశించింది. ఆ వ్యవధికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ తొలగించకుండా చూడాలని నోయిడా పోలీస్ కమిషనర్‌కు సూచించింది.

## తలసీమియా చికిత్సకోసం వెళ్తే హెచ్ఐవీ సోకింది..

# రక్త మార్పిడితో ప్రమాదంలో చిన్నారుల జీవితాలు



మధ్యప్రదేశ్ రాష్ట్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. తలసీమియా తో బాధపడుతున్న ఐదుగురు చిన్నారులు చికిత్స కోసం వెళ్లగా.. వైద్యుల నిర్లక్ష్యం ఆ పిల్లలకు జీవితాన్నే లేకుండా చేసింది. చికిత్సలో భాగంగా వైద్యులు ఆ చిన్నారులకు హెచ్ఐవీ సోకిన రక్తం ఎక్కించారు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. సత్నాకు చెందిన కొందరు చిన్నారులు తలసీమియా వ్యాధితో బాధపడుతున్నారు. తల్లిదండ్రులు వారిని సత్నాలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పిల్లల్ని పరీక్షించిన వైద్యులు వారికి రక్తమార్పిడి చేశారు. 150 మందికి పైగా దాతల నుండి సేకరించిన రక్తాన్ని మూడు వేర్వేరు బ్లడ్ బ్యాంక్స్ నుంచి తీసుకొచ్చి చిన్నారులకు ఎక్కించారు. ఈ రక్తమార్పిడితో చిన్నారులకు ప్రాణాంతక హెచ్ఐవీ బారిన పడ్డారు. రక్తం ఎక్కించిన కొన్ని రోజులకే చిన్నారులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో వారికి రక్త పరీక్షలు చేయగా హెచ్ఐవీ సోకినట్లు నిర్ధారణఅయింది. రిపోర్ట్స్ చూసి తల్లిదండ్రులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. కుటుంబ సభ్యుల్లో ఎవరికీ ఈ వ్యాధి లేకపోయినా.. పిల్లలకు సంక్రమించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, వ్యాధి సోకిన సూది వాడటంగానీ లేదంటే కలుషిత రక్తాన్ని ఎక్కించడం ద్వారాగానీ ఈ వ్యాధి సంక్రమించి ఉండవచ్చని సత్నా ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జ్ దేవేంద్ర పటేల్ తెలిపారు. తలసీమియాతో బాధ పడుతున్న ఈ ఐదుగురు పిల్లలకు అనేకసార్లు రక్తమార్పిడి చికిత్స జరిగినట్లు గుర్తించారు. ఇక ఈ ఘటనపై ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కఠిన చర్యలకు ఉపక్రమించింది. బ్లడ్‌బ్యాంక్ ఇన్‌చార్జ్, ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లను విధుల నుంచి సస్పెండ్ చేసింది. సత్నా జిల్లా ఆసుపత్రి మాజీ సివిల్ సర్జన్‌కు షోకాజు నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై లిఖితపూర్వక వివరణ సమర్పించాలని ఆదేశించింది. అంతేకాదు, వివరణ సంతృప్తికరంగా లేకుంటే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, సత్నా ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఏడాది మార్చి నెలలో తొలి హెచ్ఐవీ పాజిటివ్ కేసు నమోదైంది. మార్చి 20వ తేదీన 15 ఏళ్ల తలసీమియా పేషంట్‌కు హెచ్ఐవీ పాజిటివ్ వచ్చింది. మార్చి 26 నుంచి 28 వరకు మరో ఇద్దరు చిన్నారులకు హెచ్ఐవీ పాజిటివ్ వచ్చింది. ఏప్రిల్ 3వ తేదీన మరో కేసు నమోదు అయింది. ఇలా మొత్తం ఐదుగురు చిన్నారులు హెచ్ఐవీ బారిన పడ్డారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల జీవితాలతో వైద్యులు ఆటలాడుతున్నారంటూ మండిపడ్డారు.

# 'అలాంటి ఒప్పందమేదీ జరగలేదు' సీఎం పదవిపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య..!



కర్ణాటకలో సీఎం మార్పుపై సందిగ్ధత ఇంకా కొనసాగుతూనే ఉంది. త్వరలో కర్ణాటకలో సీఎం మార్పు ఉంటుందని, డీకే శివకుమార్ సీఎం అవుతారని డీకే వర్గం ప్రచారం చేస్తుండగా.. సీఎం మార్పు జరిగే అవకాశం లేదని, పూర్తిగా ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని సిద్ధరామయ్య సంకేతాలు ఇస్తున్నారు. ఈ విషయంపై ఆయన తాజాగా మరోసారి స్పందించారు. అసెంబ్లీలో మాట్లాడుతూ.. సీఎం పదవి షేరింగ్‌కు సంబంధించి నాడు (అసెంబ్లీ ఎన్నికల్లో విజయం తర్వాత) ఎలాంటి ఒప్పందం జరగలేదని చెప్పారు. 'నేను ఇప్పటికే ఒకసారి ఐదేళ్లు సీఎం పనిచేశాను. ఆ తర్వాత మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యాను. నాకు తెలిసినంతవరకు పార్టీ అధిష్ఠానం నాకే అనుకూలంగా ఉంది. సీఎం పదవిని ఇద్దరు వ్యక్తులు 2.5 ఏళ్ల చొప్పున పంచుకోవాలనే ఒప్పందమేదీ జరగలేదు' అని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో ప్రతిపక్షాల కామెంట్స్‌కు స్పందనగా.. ఐదేళ్లు తానే సీఎంగా కొనసాగుతానని సిద్ధరామయ్య చెప్పడం గత నాలుగు రోజుల్లో ఇది రెండోసారి. గత మంగళవారం కూడా ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేల కామెంట్స్‌కు స్పందిస్తూ.. 'ఇప్పుడు మళ్లీ చెబుతున్నా. ప్రస్తుతం నేను రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఇక ముందు కూడా నేను ముఖ్యమంత్రిగా ఉంటా' అని వ్యాఖ్యానించారు. కాగా సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ మధ్య వివాదం చాలారోజులుగా కొనసాగుతోంది. ఈ విషయం హైకమాండ్ సైతం జోక్యం చేసుకుని సయోధ్య కుదిర్చింది. అయినా ప్రయోజనం లేదు. సీఎం మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతూనే ఉంది.

### బంగ్లాదేశ్‌లో అదుపు తప్పుతున్న పరిస్థితులు...



పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాడికల్ సంస్థ ఇంక్విలాబ్ మంచ్ ప్రతినిధి షరీఫ్ ఉస్మాన్ హాదీ మృతితో దేశవ్యాప్తంగా హింస చెలరేగింది. ఈ నేపథ్యంలో అమెరికా, బ్రిటన్ తమ దేశ పౌరులకు కీలక హెచ్చరికలు జారీ చేశాయి. అప్రమత్తంగా ఉండాలని, పెద్ద సభలు, ప్రదర్శనలకు దూరంగా ఉండాలని సూచించాయి. తీవ్ర గాయాలతో సింగపూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హాదీ, ఆరు రోజుల పాటు మృత్యువుతో పోరాడి శుక్రవారం కన్నుమూశాడు. ఈ విషయాన్ని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ గురువారం రాత్రి అధికారికంగా ధృవీకరించారు. హాదీ మృతదేహం శుక్రవారం సాయంత్రం ఢాకాకు చేరుకోనుందని, శనివారం జాతీయ పార్లమెంట్ భవనం ముందు అంత్యక్రియల ప్రార్థనలు జరిగే అవకాశం ఉందని ఢాకాలోని అమెరికా రాయబార కార్యాలయం తెలిపింది. ఈ కారణంగా దేశవ్యాప్తంగా భారీ నిరసనలు, ప్రదర్శనలు జరిగే ప్రమాదం ఉందని పేర్కొంది. శాంతియుతంగా తలపెట్టిన కార్యక్రమాలు కూడా హింసాత్మకంగా మారవచ్చని, కాబట్టి అమెరికా పౌరులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరింది. బ్రిటన్ విదేశాంగ కార్యాలయం కూడా తమ పౌరులకు ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. ముఖ్యంగా హింసాత్మక ఘటనలు ఎక్కువగా నమోదవుతున్న చిట్టగాంగ్ కొండ ప్రాంతాలకు వెళ్లవద్దని స్పష్టం చేసింది. అటు, హాదీ మృతికి సంతాపంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం శనివారం (డిసెంబర్ 20) జాతీయ సంతాప దినంగా ప్రకటించింది. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బంగ్లాదేశ్‌లో శాంతిభద్రతలు క్షీణించాయని నివేదికలు వస్తున్నాయి.

### తమిళనాడులో ముసాయిదా 'సర్' ఓటర్ల జాబితా ప్రచురణ..

**చెన్నై:** తమిళనాడులో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) తర్వాత ముసాయిదా ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ శుక్రవారం విడుదల చేసింది. ఆ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 97 లక్షల మంది ఓటర్లను తొలగించారు. 66,44,881 మంది ఓటర్లు బదిలీ అయినట్లుగా, 3,39,278 మంది ఓటర్లు పలు ప్రదేశాల్లో నమోదు చేసుకున్నట్లుగా, 26,94,672 మంది ఓటర్లు మరణించినట్లుగా జాబితాలో పేర్కొన్నారు. కాగా, 2025 అక్టోబర్ 27 నాటికి తమిళనాడులో 6.41 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అయితే 'సర్' ప్రక్రియలో 97 లక్షల మందికిపైగా ఓటర్లను తొలగించడంతో ప్రస్తుతం 5.43 కోట్ల మంది ఓటర్లు మిగిలారు. వీరిలో 2.66 కోట్ల మంది పురుషులు, 2.77 కోట్ల మంది మహిళలు, 7,191 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. మరోవైపు 'సర్' ప్రక్రియలో భాగంగా రాజధాని చెన్నైలో అత్యధికంగా 14.25 లక్షల మంది ఓటర్లను తొలగించారు. దీంతో చెన్నై ఓటర్ల సంఖ్య 40.04 లక్షల నుంచి 25.79 లక్షలకు తగ్గింది. 12.22 లక్షల మంది ఓటర్లు బదిలీ అయినట్లు, 1.56 లక్షల మంది మరణించినట్లు, 27,323 మంది ఓటర్లు చిరునామాలో కనిపించలేదని, 18,772 ద్వంద్వ ఓటింగ్ కేసులు ఉన్నట్లు ముసాయిదా ఓటర్ జాబితాలో పేర్కొన్నారు. కాగా, కోయంబత్తూరులో 6.50 లక్షలు, దిండిగల్ జిల్లాలో 2.34 లక్షల మంది ఓటర్లను ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. కరూర్‌లో 79,690 మంది ఓటర్లను, కాంచీపురం జిల్లాలో 2.74 లక్షల మంది ఓటర్లను తొలగించారు. మరోవైపు షోలింగనల్లూరు, పల్లవరం నియోజకవర్గాల్లో అత్యధిక సంఖ్యలో ఓటర్ల తొలగింపు నమోదైనట్లు తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారిణి అర్చన పట్నాయక్ తెలిపారు. కొన్ని వర్గాల ఓటర్లను తొలగించినట్లుగా వచ్చిన ఆరోపణలను ఆమె ఖండించారు. ఏ ఓటరు పేరును ఏకపక్షంగా తొలగించలేదని మీడియాతో అన్నారు.

### ఈడీ దూకుడు




అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పతో పాటు ప్రముఖ నటుడు సోనూ సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ జాబితాలో నటి నేహా శర్మ, మోడల్ ఊర్వశీ రౌతేలా తల్లి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రాల ఆస్తులు కూడా ఉన్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జప్తు చేసిన ఆస్తుల్లో యువరాజ్ సింగ్‌కు చెందిన రూ.2.5 కోట్లు, సోనూ సూద్‌కు చెందిన రూ.1 కోటి, మిమీ చక్రవర్తికి చెందిన రూ.59 లక్షలు, నేహా శర్మకు చెందిన రూ.1.26 కోట్లు, రాబిన్ ఊతప్పకు చెందిన రూ.8.26 లక్షలు, ఊర్వశీ రౌతేలా తల్లికి చెందిన రూ.2.02 కోట్ల ఆస్తులు ఉన్నాయి. విదేశాల్లో రిజిస్టర్ అయిన '1×బెట్' అనే అక్రమ బెట్టింగ్ యాప్ ద్వారా రూ.1000 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో గతంలోనే ఈ సెలబ్రిటీలందరినీ ఈడీ విచారించింది. వారి ఆస్తులను 'అక్రమ సంపాదన'గా (ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్) పరిగణించి తాజా చర్యలు తీసుకుంది. ఇదే కేసులో గతంలో మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

### శబరిమల బంగారం కేసు.. ఈడీ దర్యాప్తునకు విజిలెన్స్ కోర్టు అనుమతి



శబరిమల అయ్యప్ప ఆలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. కేసులో కీలక పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు సహా సంబంధిత దస్త్రాలను ఈడీకి అప్పగించాలని సిట్‌ను ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, అరెస్టైన ఏడుగురు నిందితులకు సంబంధించి సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఈడీ దీనిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేయనుంది. శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం రావడం సంచలనం రేపింది. దీనిపై ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా.. కేంద్ర దర్యాప్తు బృందం విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. అయినప్పటికీ విజిలెన్స్ కోర్టు మాత్రం ఈడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలు



**బండ్లగూడ/శంషాబాద్,డిసెంబర్19 (సూర్యరేఖ)** హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్రా నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని హైదర్ షాకోట్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11గంటల నుండి 11:30వరకు వెంకటేశ్వరకాలనీ డైమండ్ వ్యాలీ, ప్రస్తావనగర్ తిరుమల గార్డెన్,రాధా రియాప్స్ ఫేస్ టు,పావని హార్మోని విల్లా,సాయిశక్తి అపార్ట్మెంట్స్, 11:30 నుండి 12:30 వరకు కాళీమందిర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఇండస్ వ్యాలీ, సంజయ్ గాంధీనగర్ భవానికాలనీ బైరాగి గూడ శివ సాయినగర్ సుబ్రహ్మణ్యకాలనీ రంగా రెడ్డికాలనీ, వాల్మీకి ఆశ్రమం,శివపూరి గంధం గూడ,11:30నుండి 1:00 వరకు పిఅండ్ టికాలనీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పిఅండ్ టికాలనీ ఏబిసిడి స్పెషల్ బ్లాక్స్, హైదర్ ఎంక్లేవ్,కీర్తి రిచ్మండ్ విల్లాస్ మధ్యాహ్నం12 గంటల నుండి1:00 వరకు భాగ్యనగర్ ఫీడర్ పరిధిలోని నర్సారెడ్డి కాలనీ రాధానగర్ ఫేస్ ట,కేకే కన్వెన్షన్ మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగున్నర వరకు మాధవినగర్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మాధవినగర్ కపిల్ నగర్, ఫోర్ట్ వ్యూఅపార్ట్మెంట్ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**షాపూర్ లో..**

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు షాపూర్ ఇండస్ట్రియల్ పీటర్ పరిధిలో ఘన్సీమియాగూడ, గండిగూడ,గ్రాండ్ విల్లా ఆటోనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ ఎంతరాయని గ్రహించి పనులు చేస్తున్న సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు..**
**డీసీపీ కార్యాలయంలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్**
**రాజేంద్రనగర్ జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ హెచ్చరిక**





**రాజేంద్రనగర్,డిసెంబర్19(సూర్యరేఖ)** రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు.శుక్రవారం రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో అత్తాపూర్, నార్సింగి పోలీస్ స్టేషన్ల పరిధిల్లోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.రౌడీ-షీటర్ల (నేరస్థుల) కదలికలను పోలీసులు ఎప్పుడూ పర్యవేక్షిస్తుంటారని,ఈ విషయాన్ని రౌడీషీటర్ లందరూ గుర్తుంచుకోవాలని సూచించారు.రౌడీ షీటర్లు బెయిల్ షరతులను ఖచ్చితంగా పాటించాలని నిబంధనలు తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామంటే ఏ మాత్రం కుదరదన్నారు.రౌడీషీటర్ల ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చేందుకు ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.రౌడీషీటర్ల నేర చరిత్ర వారిపై ఉన్న కేసుల వివరాలు,ప్రస్తుత జీవన విధానం,ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి నుండి రౌడీషీటర్స్ ఉన్న వారు ఎలాంటి కేసులోనైనగా తల దూర్చరాదని సూచించారు.ఈ కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టంలో ఉన్న యాక్ట్ ల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడపాల్సి వస్తుందని డీసీపీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు.రౌడీ షీటర్లు నేరప్రవృత్తిని వదిలి ఎదో ఒక ఉపాధి రంగాల్లో స్థిరపడాలని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ సూచించారు.తమ దృష్టిని నేరాల వైపు మళ్ళిస్తే ఎంతో అమూల్యమైన జీవితాలను నాశనం అవుతాయన్నారు. ప్రధానంగా అర్ధరాత్రి సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకుండా ఉండాలని వెల్లడించారు. రౌడీ షీటర్లు నిబంధనలను ఉల్లంఘిస్తే వెంటనే బెయిల్ రద్దు చేయబడుతుందని స్పష్టం చేశారు.దీని ఫలితంగా జ్యుడీషియల్ కస్టడీకి, ( కటకటాల్లోకి )పంపడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా నేరస్తులు తమ నేల ప్రవృత్తిని వదిలేసి తమ కుటుంబాల సంక్షేమం కోసం వివిధ ఉపాధి రంగాల్లో స్థిరపడాలని సూచించారు.పాత నేరస్తులు ఎవరైనా సరే మళ్లీ మళ్లీ తప్పు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.ఈ సమావేశంలో అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి వద్ద నుండే ఏరియా బుకింగ్



**ఖమ్మం,డిసెంబర్19(సూర్యరేఖ)** కల్లూరు మండల రైతులు రబీ సీజన్లో యూరియా కోసం అనవసర రద్దీ,ఆందోళన నివారించేందుకు తెలంగాణ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే మొబైల్ యాప్ను ప్రవేశపెడుతున్నట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ 20 నుండి ఈ యాప్ ప్రారంభం కానుంది.ఈ యాప్ ద్వారా రైతులు సమీప డీలర్ల వద్ద మరియు జిల్లా వ్యాప్తంగా యూరియా లభ్యతను తెలుసుకోవచ్చు. అవసరమైన యూరియా పరిమాణాన్ని ముందుగానే బుక్ చేసి, అనుకూలమైన డీలర్ను ఎంపిక చేసుకునే సౌకర్యం కల్పించబడింది.బుకింగ్ పూర్తయిన అనంతరం రైతులకు బుకింగ్ ఐడి అందించబడుతుంది.ఆ ఐడి ఆధారంగా యూరియాను పొందవచ్చు.పంట రకం మరియు సాగు విస్తీరం ఆధారంగా యూరియా పరిమాణం లెక్కించబడుతుంది.ఆధార్ ధృవీకరణతో పాటు భూమి యజమాని వివరాలు సమర్పించి కౌలు రైతులు/నాన్ డిఓఎస్ డిఎస్ రైతులు/రోఫ్ భూమి కలిగిన రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునే అవకాశం కల్పించబడింది.ఏవైనా సమస్యలు ఎదురైతే వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఇఓలు)ద్వారా లేదాఏర్పాటు చేసిన హెల్ప్లైన్ ద్వారా సహాయం పొందవచ్చు.ఈ కార్యక్రమం ద్వారా న్యాయమైన మరియు పారదర్శక యూరియా పంపిణీని నిర్ధారించడం,నిజమైన సాగుదారులకు మాత్రమే యూరియా సరఫరా చేయడం సమతుల్య ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

## గ్రామ పంచాయితీ పాలనలో వికలాంగులను భాగస్వామ్యం చేయాలి..

**కోఆప్షన్ సభ్యులుగా దివ్యాంగులకు అవకాశం కల్పించాలి..**
**విహెచ్పిఎస్ జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ**



**మందమర్రి,డిసెంబర్19(సూర్యరేఖ)** గ్రామ పంచాయతీలలో త్వరలో కోఆప్షన్ సభ్యులను ఎన్నుకోనున్న నేపథ్యంలో పంచాయితీ పాలనలో వికలాంగులను కూడా భాగస్వామ్యం చేసి పంచాయతీ కోఆప్షన్ మెంబర్ లుగా అవకాశం కల్పించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు.మండలంలోని పులిమడుగు గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన దివ్యాంగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో వృద్దులు వితంతువులు,ఒంటరి మహిళలు,వికలాంగులు చేయూత పెన్షన్ దారులు ఉన్నందున పంచాయతీ పరిధిలోని వారికి సేవలు అందించేందుకు,పంచాయితీ పాలనలో వికలాంగులను భాగస్వామ్యం చేసి పంచాయతీ కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వానికి,నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు ఇందూరి రమేష్ నాయకులు బానోతు రాజు,బొద్దుల బుచ్చిరాజం,ధరావత్ రాందాస్ దురిశెట్టి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం

**మెజారిటీ స్థాయిలో విజయం సాధించి తమ ప్రభుత్వ పనితీరుకు ప్రజలు అద్ధం పెట్టారు.**
**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరుస్తున్న తీరుకు, గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు నిదర్శనమని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అంశం, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయంపై, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య తో కలిసి చర్చించారు.జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు మెజారిటీ స్థాయిలో విజయం సాధించి తమ ప్రభుత్వ పనితీరుకు అద్ధం పట్టారని అన్నారు. గత దశాబ్ద కాలంలో నేనే రాజు, నేనే మంత్రి అన్నట్టుగా టిఆర్ఎస్ అగ్ర నాయకులు వ్యవహరించి, రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి ప్రజలపై ఆర్థిక భారం మోపి, పైగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరుపై విమర్శల వర్షం గుప్పిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసినప్పటికీ ప్రజలు అవేవీ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు హామీల్లో నాలుగు ప్రధానమైన అంశాలను అమలు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేసే దిశలో ముందుకు వెళ్లేందుకే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తమ పనితీరును ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వ్యవహరిస్తున్న తీరుపై ఆదరించి విజయం కట్టబెట్టారని మంత్రి అన్నారు.

## లోకేష్‌కి తప్ప... అవార్డులు

**హైదరాబాద్ :** నారా లోకేష్ తన కుటుంబ సభ్యుల విజయాలను ఉద్దేశిస్తూ చేసిన ఈ సరదా వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రాజకీయ క్షేత్రంలో ప్రత్యర్థులతో పోరాడటం కంటే, తన ఇంట్లోని విజేతలతో పోటీ పడటమే అత్యంత కఠినమైన సవాలుగా మారిందని ఆయన పేర్కొన్న తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ తన కుటుంబ సభ్యుల ప్రతిభను, వారు అందుకుంటున్న ప్రతిష్టాత్మక పురస్కారాలను ప్రస్తావిస్తూ చేసిన భావోద్వేగ స్ పోస్ట్ ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశమైంది. అటు తండ్రి, ఇటు భార్య, అటు తల్లి.. చివరకు కుమారుడు కూడా తనదైన శైలిలో రాణిస్తుండటంతో "ఈ పోటీని తట్టుకోవడం నా వల్ల కావట్లేదు" అంటూ ఆయన చమత్కరించారు.లోకేష్ తన పోస్ట్‌లో ఒక్కొక్కరి గురించి ఈ విధంగా పేర్కొన్నారు తండ్రి చంద్రబాబు నాయుడు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును గెలుచుకున్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త సునీల్ భారతి మిట్టర్ నేతృత్వంలోని జ్యూరీ చంద్రబాబును ఈ అవార్డుకు ఎంపిక చేసింది.

## భారతీ ఎయిర్‌టెల్ ఎండీ, సీఈఓగా శాశ్వత్ శర్మ

టెలికాం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ మేనేజింగ్ డైరెక్టరు (ఎండీ), ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ)గా శాశ్వత్ శర్మ 2026 జనవరి 1న బాధ్యతలు చేపట్టనున్నారు. అయిదేళ్ల పాటు ఆయన ఈ పదవిలో ఉంటారు. 'ప్రస్తుతం శాశ్వత్ శర్మ ఎయిర్‌టెల్ వినియోగదారు వ్యాపార విభాగానికి నేతృత్వం వహిస్తున్నారు. మిగతా అన్ని వ్యాపార విభాగాలు, కార్యకలాపాలను లోతుగా అర్థం చేసుకునేందుకు, ప్రస్తుత సీఈఓ గోపాల్ విత్తల్‌తో కలిసి పనిచేస్తారు. ఇంతకుమునుపు ఎయిర్‌టెల్ ముఖ్య కార్య నిర్వాహక అధికారిగానూ శర్మ బాధ్యతలు నిర్వహించార'ని స్టాక్ ఎక్స్ఛేంజీలకు భారతీ ఎయిర్‌టెల్ తెలిపింది. ప్రస్తుతం సీఈఓ హోదాలో ఉన్న గోపాల్ విత్తల్ 2026 జనవరి 1 నుంచి భారతీ ఎయిర్‌టెల్‌కు ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. కంపెనీ, దాని అనుబంధ సంస్థలను పర్యవేక్షిస్తారు. ఈయన కూడా కొత్త హోదాలో అయిదేళ్లుంటారు. 'కంపెనీ వృద్ధి జోరును గోపాల్, శాశ్వత్ ఇద్దరూ కలిసి ముందుకు తీసుకెళ్తారనడంలో సందేహం లేద'ని భారతీ ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ భారతీ మిత్తల్ తెలిపారు. భారతీ ఎయిర్‌టెల్ గ్రూపునకు ముఖ్య ఆర్థిక అధికారిగా (సీఎఫ్ఓ) సౌమెన్ రాయ్ నియమితులయ్యారు. ఈయన నాలుగేళ్లుగా భారతీ ఎయిర్‌టెల్ భారత కార్యకలాపాల విభాగానికి సీఎఫ్ఓగా ఉన్నారు. భారతీ ఎయిర్‌టెల్ ఇండియాకు సీఎఫ్ఓగా అఖిల్ గార్గ్ నియామకానికీ బోర్డు ఆమోదం తెలిపింది. గార్గ్, సౌమెన్ తమ కొత్త బాధ్యతలను 2026 జనవరి 1న చేపడతారు. భారతీ ఎయిర్‌టెల్‌కు కంపెనీ సెక్రటరీ, కాంప్లియెన్స్ అధికారిగా రోహిత్ పురిని నియమించనున్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి మహా మండల పూజ మహోత్సవం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏరియా జిఎం.రాధాకృష్ణ**



**రామకృష్ణాపూర్,డిసెంబర్19(సూర్యరేఖ)** రామకృష్ణాపూర్ పట్టణంలోని కోదండ రామాలయంలో గురువారం సాయంత్రం అయ్యప్ప మండలి మహ పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం అలంకరణ హారతి లక్ష్మీ గణపతి హోమం మంత్రపుష్పం మహా పూర్ణాహుతి, భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మహిళలచే ప్రత్యేక కుంకుమార్చన సైతం నిర్వహించారు.కోదండ రామాలయం వద్ద మధ్యాహ్నం (మహాభిక్ష) అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. మహాపడిపూజ కార్యక్రమానికి మందమర్రి ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొనగా వారిని అయ్యప్పస్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం రాత్రి మహాపడి పూజ మహోత్సవం గురుస్వాములు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారుల నాట్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది స్వామియే శరణం అయ్యప్ప..శరణం శరణం అయ్యప్ప..స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో కోదండ రామాలయం మార్మోగింది.ఈ మహాపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం,భజన పాటలు,భక్తి గీతాలను ఆలపించారు.

# ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలి







**జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్**

**మంచిర్యాల,డిసెంబర్19(సూర్యరేఖ)** ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించి ప్రజారక్షణ చర్యలు చేపట్టేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్ అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, నీటిపారుదల,పశుసంవర్ధక పోలీస్ వ్యవసాయ, అగ్నిమాపక రహదారులు పంచాయతీరాజ్, విద్యుత్,వైద్య ఆరోగ్య ఇతర అధికారులతో రక్షణ చర్యల ప్రణాళిక రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి మాట్లాడుతూ...జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ,రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సంయుక్తంగా అన్ని శాఖల సమన్వయంతో పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణ,ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజా రక్షణపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.భారీ వర్షాల సమయంలో వరదలు సంభవించినప్పుడు జాతీయ,రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో వరద ప్రభావిత ప్రాంతాలలో ఆర్మీ సిబ్బంది వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రమాద సమయంలో ప్రజలకు చేయవలసిన ప్రమాద హెచ్చరికలు ప్రజా అవగాహన కొరకు చేపట్టవలసిన చర్యలు తెలుసుకోవాలని,అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాప్(సిఎపి) వ్యవస్థ,అత్యవసర నిర్వహణ కేంద్రాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని,విపత్తుల సమయంలో వినియోగించుకుని చేపట్టవలసిన ప్రజా రక్షణ చర్యలను అమలు చేయాలని తెలిపారు. వర్షాల సమయంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సెంట్రల్ వాటర్ కమిషన్, నేషనల్ డేటా బేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ద్వారా వివరాలు తీసుకొని రక్షణ చర్యల దిశగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని విపత్తు ప్రభావిత ప్రాంతాలను తక్షణమే గుర్తించాలని, క్రమబద్ధమైన నిర్వహణ ప్రక్రియ కలిగి ఉండాలని తెలిపారు.పునరావాస కేంద్రాలలో కనీసం 10 రోజులు ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖలు తమ పరిధిలో చేపట్టవలసిన రక్షణ చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండి విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ నెల 22వ తేదీన అన్ని జిల్లాలలో మాక్ డ్రిల్ నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలోని చెన్నూర్ మండల తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల రక్షణ దిశగా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.లోతట్టు ప్రాంతాలు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ పునరావస కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన ఆహారం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని,కేంద్ర,రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో ప్రజల రక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన చిన్నారిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు



**రాజేంద్రనగర్,డిసెంబర్19(సూర్యరేఖ)** ఆడుకుంటూ తప్పిపోయిన చిన్నారిని పోలీసులు కుటుంబ సభ్యులకుఅప్పగించారు.ఈ సంఘటన అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్ పిల్లర్ నెంబర్ 208 వద్ద డైమండ్ మిషన్ స్కూల్ వద్ద డిసెంబర్ 16 వ తేదీన ఆడుకుంటూ శివాని(9)తప్పి పోయింది. రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళుతున్న సమయంలో రాజేంద్రనగర్ పెట్రోల్ మొబైల్ పోలీసులకు శివాని కనిపించింది.పాప దొరికిన స్థలంలో స్థానికులను విచారించగా వారు ఎవరు ఈ పాప గురించి చెప్పకపోవడంతో రాజేంద్రనగర్ పోలీసులు పాపను హోమ్స్ కు తరలించారు. మరొకవైపు డిసెంబర్ 16వ తేదీన బాలిక తప్పిపోయిందని బాలిక కుటుంబ సభ్యులు అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. స్థానికంగా ఉన్న సిసి కెమెరాల ను అత్తాపూర్ పోలీ సులు పరిశీలించగా పోలీసులు బాలికను తీసుకెళ్లినట్లుగా సీసీ కెమెరాలు రికార్డు అయింది. వెంటనే రాజేంద్రనగర్ పోలీసులను,అత్తాపూర్ పోలీసుల సంప్రదించి హోమ్స్ నుంచి బాలికను రప్పించి బాలిక కుటుంబ సభ్యులకు రాజేంద్రనగర్ జోన్ డిసిపి డీసీపీ యోగేష్ గౌతమ్ సమక్షంలో అప్పగించారు.ఇది ఇలా ఉండగా పక్కపక్కనే ఉన్న రెండు పోలీస్ స్టేషన్ల పోలీసుల సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తుంది.కనీసం మిస్సింగ్ కేసులపై కూడా ఇరు పోలీస్ స్టేషన్ లలో సమన్వయం లోపించడం గమనార్హం.

## శబరియాత్ర పూర్తి చేసుకున్న స్వాములకు సన్మానం



**రాజేంద్రనగర్,డిసెంబర్19(సూర్యరేఖ)** సువర్ణభూమి శబరిమల మహాపాదయాత్రలో భాగంగా శ్రీవాసవి అమ్మవారి భక్తుడు ఓరుగంటి మల్లేష్ గుప్తా కాటేదాన్ అయ్యప్పస్వామి దేవాలయం నుండి పాదయాత్రగా బయలుదేరి శబరిమల చేరుకొని తరలివచ్చారు.అయ్యప్ప స్వామి దర్శనం విజయవంతం చేసుకొని వచ్చిన సందర్భంగా బాబుల్ రెడ్డినగర్ ఫ్రెండ్స్ యూత్ అసోయేషన్ తరపున సన్మానం చేశారు.శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో చిరు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మెంబర్ సోమ శ్రీనివాస్,పల్లపు జగన్,సురేష్ రమేష్ లింగం అరుణ్,రవి,వాసవి దేవాలయం ఫౌండర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అర్థం శ్రీనివాస్ గుప్తా,ఆర్యవైశ్య యువజన సంఘము ప్రెసిడెంట్ గుడిపల్లి శేఖర్ గుప్తా,ఫౌండర్ సభ్యులు సోమ అశోక్ గుప్తా,పూరి శ్రీనివాస్ గుప్తా గంగూలీ నరసింహా గుప్తా,ఆర్యవైశ్య మండల సంఘం ప్రసిడెంట్ వనమాల సురేష్ గుప్తా,వల్లకొండ విజయకుమార్ గుప్తా,చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా,పాండుగుప్తా,ఎస్.ప్రకాష్ గుప్తా,ప్రశాంత్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కేపి సి.హెచ్.పిని సందర్శించిన సిహెచ్పీస్ జిఎం రామ్మూర్తి



**రామకృష్ణాపూర్,డిసెంబర్19(సూర్యరేఖ)** మందమరి ఏరియా రామకృష్ణాపూర్ లోని సిహెచ్పిపిను డి.జి.ఎం.కరీముల్లా ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి ఝాలతో కలిసి సిహెచ్పీస్ జిఎం రామ్మూర్తి శుక్రవారం ఆర్కేపి సిహెచ్పీను సందర్శించి తనిఖీ చేశారు.ప్లాంటు మొత్తం అన్నిదిశలలో వారు తనిఖీ చేసి గతంలో వారి సూచనలను ఇక్కడ ప్రాక్టికల్ గా చేసి సి.హెచ్.పి.ని ప్రమాధరహితంగా, పర్యావరణాన్ని ఆహ్లాధంగా,రికార్డులు చక్కగా మెయింటైన్ చేస్తున్నందుకు వారు సిఎస్పీ ఇంఛార్జ్ ఛంద్రమౌళిని అభినందించారు.క్రమ శిక్షణ, సాంకేతికంగా పనిచేయడంలో గాని ఇక్కడి కార్మికులు ముందున్నారని వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్పీస్ జిఎం రామ్మూర్తి ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి ఝా,సిఎస్పీ ఇంఛార్జ్ ఛంద్రమౌళి డివైజిఎం కరీముల్లా,పిట్ సెక్రటరీ హరిరామకృష్ణ,సిరాజుద్దీన్,సూపర్ వైజర్స్ కల్లెపెల్లి శ్రీనివాస్,మురళీకృష్ణ,జే.శ్రీనివాస్,ఆఫీస్ స్టాఫ్ నరేంద్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జామే మస్జీద్ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం



**కోరుట్ల :** పట్టణంలోని జామే మస్జీద్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జామే మస్జీద్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మసిఉద్దీన్, కోశాధికారిగా ఎన్నికైన అక్రమ్ ఉల్ల ఖాన్, బషీరుద్దీన్ లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఆనంతరం మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్ధికి మాట్లాడుతూ, జామే మస్జీద్ నూతన కార్యవర్గం పట్టణంలోని ముస్లిం సమాజ ఐక్యత, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. మస్జీద్ పాలకవర్గంలో పరదర్శకతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మసిఉద్దీన్ మాట్లాడుతూ, తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జామే మస్జీద్ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణతో పాటు సమాజ హితానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు..ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు అబ్దుల్ ముబీన్, మహమ్మద్ సాజీద్ అలీ,,ముక్రం బైగ్,సలావుద్దీన్, సుజాయిత్ అలీ, జమీల్,వాజిద్,అద్నాన్, నజీబ్,ముజాహిద్,వాసిక్ ఉర్ రహమాన్, సులేమన్, న్యాయవాది ఫసివుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## క్షయ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్**

**జగిత్యాల :** క్షయ వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో టిబి ఛాంపియన్ల కోసం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రభుత్వం చేపడుతున్న టిబి నిర్మూలన చర్యలు, ప్రతి ఏఏఎం సెంటర్ మరియు సబ్-సెంటర్ స్థాయిలో టిబి లక్షణాలపై అవగాహన కార్యక్రమాల ఆవశ్యకత గురించి టిబి ఛాంపియన్లకు వివరించారు.అలాగే, క్షయ వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ్ యోజన పథకం క్రింద ప్రభుత్వం అందిస్తున్న నెలకు 500 రూపాయల ను పోషకాహారం నిమిత్తం నేరుగా పేషెంట్ల యొక్క ఖాతాలోకి మార్చడం వంటి ప్రయో జనాల గురించి వివరించారు.

# డాక్టర్ శ్రీలత లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ కు ఫిర్యాదు

**డాక్టర్స్ మాఫియాను అరికట్టాలి..**
**డిఎంహెచ్ఓకు విన్నపం..**
**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్**






**బెల్లంపల్లి,డిసెంబర్19(సూర్యరేఖ)** సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం చేయడంతో ఓ నిండు ప్రాణం పోవడానికి కారణమైన డాక్టర్ ఎం. శ్రీలత లైసెన్స్ రద్దు చేయాలని,శ్రీలత నర్సింగ్ హెూమ్ ను సీజ్ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డిఎంహెచ్ఓ అనిత కు న్యాయవాది కొయ్యల ఏమాజి,ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు దుర్గం ఎల్లయ్య లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. డాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ప్రాణం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాలలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉన్న శ్రీలత నర్సింగ్ హెూమ్ కు కాగజ్ నగర్ పట్టణానికి చెందిన కుమ్మరి పద్మవసంతరావు దంపతులు డెలివరీ కోసం ఆసుపత్రికి 15వ తేదీన వచ్చారు.మధ్యాహ్నం ఒంటి గంటకు హాస్పిటల్ లో పద్మను అడ్మిట్ చేశారు.కానీ 3:46 గంటలకు చెకప్ చేసి ఆపరేషన్ చేస్తానని చెప్పి రాత్రి తొమ్మిది గంటల వరకు కూడా ఆమెను పట్టించుకోలేదు.రాత్రి తొమ్మిది గంటలకు డాక్టర్ వచ్చి కడుపులో ఉన్న బిడ్డ పల్స్ అందడం లేదని,ప్రాణం హైరిస్క్ లో ఉందని ఆపరేషన్ చేయకుండా ఆపేశారు.తర్వాత ఆపరేషన్ చేయడంతో అప్పటికే ఆలస్యమై కడుపులో బిడ్డ చనిపోయిందని ఏమాజి ఆవేదన వ్యక్తం చేశారు.బిడ్డ మృతికి కారణమైన డాక్టర్ శ్రీలత లైసెన్స్ రద్దు చేసి,నర్సింగ్ హెూమ్ లైసెన్స్ రద్దు చేయాలని బాధిత కుటుంబానికి రూ.25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని ఏమాజి డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్,డిఎంహెచ్ఓకు ఫిర్యాదు చేయగా దేనిపై విచారణ కమిటీ వేస్తామని,వారి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.బాధిత కుటుంబ సభ్యుల తరపున జిల్లా వినియోగదారుల ఫోరంలో కేసు వేస్తామని ఏమాజి తెలిపారు.జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఏమాజి,దుర్గం ఎల్లయ్య,దుర్గం రాజేశ్వర్ బాధితులు వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లగడ్డ గ్రామ దేవత బొడ్డురాయికి దేవర శ్రీనివాస్ ప్రత్యేక పూజలు,అన్నప్రసాద వితరణ

**హైద్రాబాద్,డిసెంబర్19(సూర్యరేఖ)** హైదరాబాద్ కు తలమానికమైన కార్వాన్,తాళ్లగడ్డ రాజలింగయ్య కబ్బడ్డి స్టేడియం ప్రాంతంలో భక్తుల పూజలందుకొంటున్న గ్రామ దేవత శ్రీబొడ్డురాయికి అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నప్రసాద వితరణలో బాగస్వాములైనారు.ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త, ప్రముఖ సంఘ సేవకులు ప్రవీణ్



యాదవ్,బిజెపి నాయకులు రాదాకిషన్,బండారు శ్రీధర్,శివరాజ్ యాదవ్,సందేష్ యాదవ్,విశాల్



తదితరులతో పాటు పరిసర ప్రాంత భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పాన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సత్తుశీను నియామకం..



**హైదరాబాద్,డిసెంబర్19 (సూర్యరేఖ)** ఆంధ్ర ప్రదేశ్, తెలం గాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన సత్తు శ్రీనుని పాన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా నియమిస్తూ హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సత్తు శ్రీను మాట్లాడుతూ...నా మీద నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు చైర్మన్ మాధవ్,నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండలకు ధన్యవాదాలు తెలియజేశారు.నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని పేర్కొన్నారు.మా హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణ కు కట్టుబడి ఉంటామని తెలిపారు.పదవి స్వీకరించిన సందర్భంగా సంస్థ సభ్యులు,పురప్రముఖులు సత్తు శీనును సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీశివశంకర మహామాయి దేవాలయంలో ఘనంగా అమ్మవారికి విశేష పూజలు,అన్నప్రసాద వితరణ





**ఉప్పల్,డిసెంబర్19(సూర్యరేఖ)** ఉప్పల్‌లోని శ్రీశివశంకర మహామాయి దేవాలయంలో మార్గశిరామాస అమావాస్య సందర్భంగా శుక్రవారం అమ్మవారి విశేష పూజలు,అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంతచారి బిక్షపతి, రాజగోపాలచారి శ్రీనివాస్ మధు,పవన్,చోల్లేటి శ్రీనివాస్ శ్రీధరచారి,పలేర్ల గోపి,శ్రీనివాస్ శర్మ శామీర్ పేట హనుమంత్ రెడ్డి,బజార్ జగనాథ్ గౌడ్,కృష రెడ్డి,పాలకూర్ల ప్రవీణ్,కృషరెడ్డి,జగన్, ఏసూరి యాదగిరి,పూడూర్ కృష రెడ్డి,నవీన్, ముదుగొండ రావి,శ్రీనివాస్,గుండాల అనిల్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి,నర్సింహాచారి,రావు,నర్సింగ్ రావు తురాయిదాస్ మహేష్ జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్ గోపిచారి,పసుపునేటి రమేష్, వెంకటయ్య కుమార్ భాస్కర్ చారి,బూతుకూరి సాయికుమార్ గౌడ్ నవీన్ గౌడ్, పాపయ్యగౌడ్ రాజు,సందీప్,మహేష్ కుమార్ భవాని శంకర్,లక్ష్మణ్,సంతోష్ కుమార్ బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్ యదిగౌడ్ వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

## కాలబైరవ స్వామి దేవాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు

**ఉప్పల్,డిసెంబర్19(సూర్యరేఖ)** ఉప్పల్ బాగాయత్ లో గల కాల భైరవస్వామి దేవాలయంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ గంధం నాగేశ్వరరావు,ఉప్పల్ డివిజన్ నాయకులు ఆకుల



మహేందర్,జెట్టా కిషోర్ రామ్ రెడ్డి,అన్య బాలకృష కడిగే శేఖర్,పంగా మహేందర్ రెడ్డి,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి డిఈని కలిసిన కార్పొరేటర్ బొహిని దర్శన్



**హైద్రాబాద్,డిసెంబర్19(సూర్యరేఖ)** సాహుకారి కార్వాన్ ప్రాంతంలోని బాంజావాడి బాల హనుమాన్ ఆలయం వద్ద ప్రాణాంతకంగా మారిన విద్యుత్ వైర్ల మామ్మతుతో పాటు అదనపు విద్యుత్ స్తంభాల కోసమై సంబంధిత విద్యుత్ శాఖ బేగంబగర్ డిఈ ఫరాహత్ అలీ మొహమ్మద్ ని జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బొహిని దర్శన్ మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేసి,సమస్యల తీవ్రతను వివరించారు.ఈ సందర్భంగా దర్శన్ మాట్లాడుతూ...సమస్యలపై సంబంధిత విద్యుత్ శాఖ డిఈ సానుకూలంగా స్పందించి,త్వరలోనే సమస్యలను పరిస్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు.తనమీద విశ్వాసంతో సమస్యలతో వచ్చిన ప్రజలకు సేవా చేసి డివిజన్ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.జియాగూడ డివిజన్ తో పాటు పరిసర ప్రాంతాల ప్రజల సమస్యలను పరిస్కారాని పాటుపడుతూ అభివృధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.

## రామంతాపూర్ డివిజన్‌లోని అన్ని పార్కులను అభివృద్ధి చేస్తాం:

**కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు**



**ఉప్పల్,డిసెంబర్19(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలోని అన్ని పార్కులను సమగ్రంగా అభివ ృద్ధి చేస్తామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు తెలిపారు.శుక్రవారం ప్రగతినగర్‌లో ఉన్న మూడు పార్కుల్లో ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్‌లు, వృద్ధులకు సిటౌట్లు,మురుగుదొడ్లు తదితర సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.పార్కులను మరింత ఆహ్లాదకరంగా, ప్రజలకు ఉపయోగకరంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి. నాగమణి ఏ.ఈ.మౌనిక,వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, కాలనీ అధ్యక్షుడు ఆర్రోజ్,కృష మూర్తి, దామోదర కామేశ్వరరావు,దేవ,ప్రవీణ్ గౌడ్,అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకల ట్రాక్టర్ బోల్తా పలువురికి గాయాలు..



**నిజాంపేట,డిసెంబర్19(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)శివారులోని పోచమ్మ వాగు వద్ద శుక్రవారం ట్రాక్టర్ ప్రమాదం జరిగింది.కల్వకుంట నుంచి ధర్మారం వెళ్తున్న ఇటుకలలోడ్ ట్రాక్టర్, అతివేగం కారణంగా అదుపుతప్పి వాగులోకి దూసుకెళ్లింది.ఈ ఘటనలో ఇద్దరు మహిళా కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే వారిని 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు సమాచారం అందుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ మహొత్సవం..

**నిజాంపేట,డిసెంబర్ 19(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శుక్రవారం కన్నె స్వామి గేరిగంటి హరి స్వగృహంలో గురుస్వామి రామచంద్రం ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ మహొత్సవం కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.అనంతరం అయ్యప్పస్వాములు బీక్షలో పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి,కృష కాంత్,శ్రావణ్ కుమార్,సతీష్,సాయి మనోహర్, బన్నీ,గణేష్, వంశీ అయ్యప్పస్వాములు,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మదన్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్నికైన నూతన సర్పంచ్,లు



**కామారెడ్డి,డిసెంబర్19(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది.స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ సమర్థ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక గ్రామ పంచాయతీల్లో భారీ మెజారిటీతో గెలుపొందారు.మొత్తం నియోజకవర్గంలో సుమారు 85 శాతం గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం కొనసాగింది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వంద్రికల్, తిప్పారం సాతెల్లి కారక్వడి మల్లాయిపల్లి,ఎల్లమ్మ తండా జగదాంబతండా కానాపూర్,రాంపల్లి స్కూల్ తండా పరమల్ల మాలోత్ తండా,మాలోత్ సాంగ్యానాయక్ తండా మోంబాజిపేట్,భ్రమణపల్లి, లింగంపల్లి కలాన్ తదితర గ్రామాలకు చెందిన సర్పంచ్,లు ఉప సర్పంచ్,లు,వార్డ్ మెంబర్లు ఎమ్మెల్యే మదన్మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గెలుపొందిన ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నేడు ప్రజల తీర్పుతో గౌరవం దక్కడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్లుగా ప్రజాసేవ చేసే అవకాశం పొందడం గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్,లు ఉపసర్పంచ్,లు వార్డ్ మెంబర్లు మాట్లాడుతూ...ఎమ్మెల్యే మదన్మోహన్ నాయకత్వంలో పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు నేడు గుర్తింపు, గౌరవం లభించిందని తెలిపారు.

# కోళ్ల పెంపకంతో రైతులకు ఆర్థిక బలం





**పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పరిశోధన నిర్దేశకులు డాక్టర్ సి.హెచ్.హరికృష?**

**రాజేంద్రనగర్,డిసెంబర్19(సూర్యరేఖ)**రైతులు ఆర్థిక పరిపుష్టికి కోళ్ల పెంపకాన్ని ఎంచుకోవాలని పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పరిశోధన నిర్దేశకులు డాక్టర్ సి.హెచ్.హరికృష వ్యాఖ్యానించారు. అందుకు రైతులను ప్రభుత్వం ప్రోత్సహించేందుకు చొరవ చూపుతున్నట్లు తెలిపారు.ఐకార్ ఎస్సీ సబ్ ప్లాన్ కింద,వైఎఫ్ఏ కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయంతో వనపర్తి జిల్లాకు చెందిన షెడ్యూలు కులాల మహిళ రైతులకు కోళ్ల పరిశోధన స్థానంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళా రైతులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత మహిళా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు,ముఖ్యంగా పెరటి కోళ్ల పెంపకం ఎంతో కీలకమని అన్నారు.మహిళా రైతుల ఆర్థిక సాధికారతకు పెరటి కోళ్ల పెంపకం ఒక వరమన్నారు.దీంతో పాటు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కృష దైద మాట్లాడుతూ...పెరటి కోళ్ల రంగంలో ఉన్న నూతన వాణిజ్య అవకాశాల గురించి వివరించారు.ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ అనిల్ పవన్,డాక్టర్ రామకృష ,వైఎఫ్ఏ కెవికె మదనపురం నిపుణులు డాక్టర్ భవాని మహిళా రైతులకు'రాజశ్రీ' కోడి జాతి ప్రత్యేకతలను వివరించారు.ఇవి తక్కువ ఖర్చుతో పెరిగి నాణ్యమైన గుడ్లు,మాంసాన్ని అందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా 20మంది మహిళా రైతులు పౌల్ట్రీ ఫారమ్‌ను సందర్శించి,కోళ్ల పెంపకంలోని ఆధునిక మెళకువలను తెలుసుకున్నారు.

# తెలంగాణ ఆదివాసీ ఎరుకల కాంగ్రెస్ రాష్ట్ర ఛైర్మెన్ గా కూరాకుల కృష





**హైద్రాబాద్,డిసెంబర్19(సూర్యరేఖ)** తెలంగాణ ఆదివాసి ఎరుకల కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం గాంధీభవన్ లో జరిగింది.ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ కోసంమై తెలంగాణ ఆదివాసి ఎరుకల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.తెలంగాణ ఆదివాసి ఎరుకల కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ గా కూరాకుల కృష ఏకగ్రీవంగా నియమితులైనారు.వైస్ చైర్మన్ గా శ్రీరామ్ శివకుమార్,రాష్ట్ర కన్వీనర్ గా బుడ్డా సత్యనారాయణ సలహాదారులుగా కెమ్సారం ఎల్లయ్య,మానుపాటి వినోద్,ఉండాడి సత్యనారాయణ,రాష్ట్ర ఎరుకల మహిళా కాంగ్రెస్ కన్వీనర్ గా శ్యామల,రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులుగా నల్లగొండ సమ్మయ్య,సోషల్ మీడియా ప్రతినిధిగా చర్ల రమేష్ నియామకం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ కూరాకుల కృష మాట్లాడుతూ...భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా ఉమ్మడి పది జిల్లాలలో ఉన్నటువంటి ఆదివాసి ఎరుకల కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రతి ఎరుకల కార్యకర్తకు అందే విధంగా చూడడం ముఖ్యఉద్దేశ్యమని అన్నారు.మొన్న జరిగిన సర్పంచి ఎన్నికల్లో గెలుపొందిన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ఎరుకల వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు గురించి,రేపు రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ గెలిచే విధంగా ప్రతి ఎరుకల కాంగ్రెస్ కార్యకర్త క ృషి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉషాకిరణ్ మేడం శ్రీనివాస్ మోహన్ సుధాకర్ శ్రీనివాస్,వనం గంగయ్య జయ,బాబు,తదితర వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ పంపిణీ..



**నిజాంపేట,డిసెంబర్19(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ చిమ్మణమైన శైలజ శ్రీనివాస్,ల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ శైలజ శ్రీనివాస్ మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్ర సంక్షేమ పథకాలు గ్రామంలో ప్రతి ఒక్క అర్హులకు అందజేస్తా అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాము,ఉపసర్పంచ్ రాజశేఖర్,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన గ్రామ సర్పంచ్..



**నిజాంపేట,డిసెంబర్19(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన బండారి రాజయ్య(60) ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గేరిగంటి బాబు వార్డు సభ్యులు టంకరి ప్రశాంత్,బండారి ఎల్లం,గ్రామస్తులు సిద్ధరాంరెడ్డి, గరుగుల సుధాకర్,చల్మెటి శివప్రసాద్,జాల పోచయ్య,అమర్ సుధాకర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మెగా క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,డిసెంబర్19(సూర్యరేఖ)** మల్లాపూర్ ఎస్ వైసి గ్రౌండ్స్ లో ఐనోన్ చర్చి పాస్టర్ సి.హెచ్.ఎస్.రాజు ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిర్వహించిన మెగా క్రిస్మస్ సంబరాల్లో గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని క్రైస్తవ సోదర,సోదరీమనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ...క్రిస్మస్ పండుగ శాంతి,ప్రేమ, సోదరభావం,త్యాగం వంటి విలువలను గుర్తు చేస్తుందని,యేసుక్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకమని ఆమె అన్నారు.అన్ని మతాలు మానవత్వం,ఐక్యతను చాటుతాయని,మల్లాపూర్ డివిజన్లో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా అభివృద్ధి దిశగా సాగాలని ఆకాంక్షించారు.

## జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నితిన్ నబీన్ కు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ సంపత్



**ఉప్పల్,డిసెంబర్19(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వహణ అద్యక్షులుగా నియమితులైన నితిన్ నబీన్ ను డిల్లీ భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం బీజేవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.తమరి నాయకత్వంలో తెలంగాణలో బీజేవైఎం పతిష్టత కోసం తనవంతు క ృషి చేస్తానని ఈ సందర్భంగా తెలంగాణ సంపత్ నితిన్ నబీన్ కు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులను కలవడం సంతోషంగా ఉందని తెలిపారు.

# కొత్త హైకోర్టు నిర్మాణ పనుల వేగవంతంపై సీఎస్ వికాస్ రాజ్ సమీక్ష..!



రాజేంద్రనగర్,డిసెంబర్19 (సూర్యరేఖ) రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన సముదాయం పనుల పురోగతిని రవాణా,రహదారులు భవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ పరిశీలించారు.పనులను నిరీత గడువులో పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్లు (బిల్డింగ్స్) ఎలక్ట్రికల్),ఆర్అండ్ బీ ఫీల్డ్ ఇంజినీర్లు కాంట్రాక్టర్ సంస్థ డీఈసీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ (ఇండియా)ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు, కన్సల్టెంట్లు టీమ్ వన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు పాల్గొన్నారు.పనుల వేగం,క్రమబద్ధత నాణ్యతను వికాస్ రాజ్ సమీక్షించి,వివిధ దశల పూర్తి కాలపట్టికలను ఖరారు చేశారు.తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక న్యాయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా చేపట్టిన ఈ కొత్త హైకోర్టు భవన సముదాయానికి రూ.2,583 కోట్ల పరిపాలనా అనుమతి ఉంది. మొత్తం 36.52లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం సాగుతోంది. ఇందులో సివిల్,ఎలక్ట్రికల్,ఎంఈపీ పనులకు రూ.1,980 కోట్లు, ఫర్నిచర్ మరియు ఆపరేటివ్ పరికరాలకు రూ.603 కోట్లు కేటాయించారు. 2024 డిసెంబర్7న జారీ చేసిన జీఓ ఆర్టీ నెం.827ద్వారా పరిపాలనా ఆమోదం లభించింది.పనుల సమీక్షలో భాగంగా, డ్రాయింగ్లను ముందుగానే సమర్పించాలని కన్సల్టెంట్లను వికాస్ రాజ్ ఆదేశించారు.తద్వారా కార్మికులు సామగ్రి యంత్రాల సమర్థ వినియోగం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.పనుల పూర్తి కార్యక్రమాన్ని చీఫ్ ఇంజినీర్ (బిల్డింగ్స్) కన్సల్టెంట్లు,కాంట్రాక్టర్ కలిసి రూపొందించాలని దానిపై తరచూ సమీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఒప్పందంలో పేర్కొన్న మైలురాళ్ల ప్రకారం పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.న్యాయ అధికారుల సూచనలకు అనుగుణంగా మార్పు చేసిన నమూనాలను ఆలస్యం లేకుండా సిద్ధం చేసి అనుమతులు పొందాలని కన్సల్టెంట్లకు ఆదేశించారు.జోన్-2కు సంబంధించిన అటవీ అనుమతులు సహా అన్ని క్లియరెన్సులను త్వరితగతిన పూర్తిచేయాలని చీఫ్ ఇంజినీర్ (బిల్డింగ్స్)కు సూచించారు.డిజైన్ మార్పుల వల్ల ఏర్పడిన ఆలస్యాలను అధిగమించి చేందుకు కన్సల్టెంట్లు కాంట్రాక్టర్ సమన్వయంతో పనిచేయాలని ప్రాజెక్టును సమయానికి పూర్తిచేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ స్పష్టం చేశారు.

# ఫర్టిలైజర్ యాప్ ద్వారానే యూరియా విక్రయాలు జరగాలి

## యాప్ పై డీలర్లకు అవగాహన కల్పించిన మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి...




నిజాంపేట,డిసెంబర్19(సూర్యరేఖ) మండల కేంద్రంలోని రైతులు యూరియా విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియాను అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని శుక్రవారం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ఆధ్వర్యంలో సొసైటీ నిర్వాహకులు ఫర్టిలైజర్ డీలర్ యాప్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత సీజన్లో యూరియా కోసం రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.ఫర్టిలైజర్ మొబైల్ యాప్ ద్వారా రైతులు తమ పంట వివరాలు సాగు విస్తీర్ణం ఆధారంగా ముందుగానే యూరియాను బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.యాప్లో బుకింగ్ చేసిన రైతుకు ప్రత్యేక బుకింగ్ ఐడి లభిస్తుందని ఆ ఐడితో పాటు ఆధార్ కార్డు,పట్టా లేదా పాస్బుక్ చూపించి సంబంధిత ఎరువుల దుకాణంలో యూరియాను పొందవచ్చని వివరించారు.ఈ విధానం అమలులోకి వస్తే రైతులు డీలర్లు అధికారులు మూడు వర్గాలకూ ఎరువుల లభ్యతపై స్పష్టమైన సమాచారం అందుతుందని వివరించారు.పంటకు అవసరమైన మోతాదులోనే సరైన సమయంలో యూరియా సరఫరా జరిగి రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సకాలంలో ఎరువులు పొందుతారని అధికారులు స్పష్టం చేశారు.మొత్తానికి ఫర్టిలైజర్ మొబైల్ యాప్ ద్వారా యూరియా పంపిణీ విధానం రైతులకు మరింత ఉపయోగకరంగా మారనుందని వ్యవసాయశాఖ అధికారులు వెల్లడించారు.ఈ యాప్ పై గ్రామసభల ద్వారా రైతులకు తెలియజేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్రీలత మౌనిక,రమ్య, సొసైటీ సీఈవో శోభరాణి ఆపరేటర్ రమేష్, ఫర్టిలైజర్ డీలర్ శ్రీనివాస్ గౌడ్ రంజిత్ గౌడ్, రాజు,వడ్ల శ్రీనివాస్ విశ్వనాథ్ రజనీకాంత్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# చల్మెడలో పెద్దపులి సంచారం






రాత్రి వేళలో పంట పొలాలకు వెళ్ళవద్దని ఫారెస్ట్, పోలీస్ అధికారుల సూచన..

నిజాంపేట,డిసెంబర్19(సూర్యరేఖ)గత వారం రోజులుగా కామారెడ్డి జిల్లాలోని పెద్దమల్లారెడ్డి కంచర్ల గ్రామాలలో పెద్దపులి తిరుగుతున్నట్లుగా ఫారెస్ట్ అధికారులు గుర్తించినందున,అట్టి పెద్దపులిని శుక్రవారం ఉదయం చల్మెడ గ్రామ శివారులో గల మల్లన్నగుట్ట వద్ద రైతు పొద్దున వ్యవసాయం పొలం వద్ద బర్రె పాలు పిండుకుని వస్తున్న సమయంలో వెనుక నుండి పరిగెత్తుకుని వస్తున్న పులిని గమనించి కేకలు వేయడంతో పులి అక్కడ నుంచి వెళ్లిపోవడం గమనించి అతను వెంటనే పోలీస్,ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో స్థానిక ఎస్ఐ రాజేష్,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విద్యాసాగర్, హుటా హుటీన సంఘటన స్థలానికి చేరుకొని పెద్దపల్లి అనవాళ్లను పరిశీలించారు.గ్రామస్తులు మల్లన్నగుట్ట ప్రాంతంలో వెళ్ళ వద్దన్నారు.అలాగే రాత్రివేళలో రైతులు పంట పొలాల వద్ద ఉన్నటువంటి పశువులను ఇండ్లలోకి తీసుకువచ్చి కట్టేసుకోవాలని రాత్రి వేళల్లో రైతులు అత్యవసర సమయంలోనే పంట పొలాలకు వెళితే ఒంటరిగా వెళ్లవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీఓ నరసింహారెడ్డి,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లక్ష్మణ్,గీతా,ప్రమీల,మహేష్,హెడ్ కానిస్టేబుల్ పరుశురామ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీని నాలుగు డివిజన్లుగా తీర్చిదిద్దాలి..

బీఆర్ఎస్ నాయకులు కుంభగళ్ల ధనరాజ్



మణికొండ,డిసెంబర్19(సూర్యరేఖ)మణికొండ మున్సిపాలిటీని గ్రేటర్ లో విలీనం చేశాక కేవలం రెండు డివిజన్లుగా మాత్రమే చేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు కుంభగళ్ల ధనరాజ్ అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ మేరకు సర్కిల్ మున్సిపల్ అధికారులను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మణికొండ సర్కిల్లో 90వేల వరకు దాదాపు రెండు లక్షలకుపై చిలుకు జనాభా ప్రజలు ఉన్నారన్నారు.కేవలం రెండు డివిజన్లుగా మణికొండ,నెక్నాంపూర్ లు మాత్రమే చేయడం అన్యాయమని అన్నారు.కనీసం పుప్పాలగూడ చిత్రపురిల పేర్లతో కలిపి మొత్తంగా నాలుగు డివిజన్లు చేయడం సబబని అన్నారు.ఒక వేళ సాధ్య సాధ్యాలు కానీ పరిస్థితిలో కనీసం పుప్పాలగూడ పేరున ఒక డివిజన్ పెంచాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం మణికొండ పరిసర ప్రాంతాలలో పేరుగాంచిన అలకాపూర్ టౌన్ షిప్ తో పాటు వెంకటేశ్వరకాలనీ,ఈవీవీ కాలనీ,పోయినార్ కాలనీ,వైఎస్ఆర్ కాలనీ గోల్కొండ హిల్స్,బ్లూ ల్యాగూన్,కోహినూర్ విలాస్,ప్లోటిలా,వుడ్ ల్యాండ్స్ విల్లాలు అన్నియు నెక్నాంపూర్ పరిధిలో విరివిగా ఉన్నాయని,కావున నెక్నాంపూర్ పేరు మాత్రం మార్పవద్దని కోరినట్లు తెలిపారు.ఈ మేరకు అధికారులు సానుకూలత వ్యక్తం చేసినట్లు వివరించారు.

## కొత్త సర్పంచులకు,వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపిన..మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బుడ్డ భాగ్యరాజ్



మెదక్,డిసెంబర్19(సూర్యరేఖ) గత మూడు విడుతలుగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కొత్త సర్పంచులు,వార్డు సభ్యులకు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ శుభాకాంక్షలు తెలిపారు.మెదక్ జిల్లా చేగుంట మండలంలోని కాంగ్రెస్ పార్టీ తరఫున ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు వార్డు సభ్యులకు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.మండలంలోని గ్రామాల ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన ప్రతినిధులు గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన ఆకాంక్షించారు.విజయం సాధించిన ప్రతి సర్పంచ్,వార్డు సభ్యులు పేరుపేరునా ఆయన అభినందనలు తెలియజేశారు.

## ఈనెల 22వ తేదీన విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలి..

రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు




కామారెడ్డి,డిసెంబర్19(సూర్యరేఖ) ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణనష్టాలను నివారించవచ్చని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణా రావు అన్నారు. శుక్రవారం ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) అధికారులతో కలిసి,రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ...రాష్ట్రంలో ఈ నెల22న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు,ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు.వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు.ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు.దాదాపు అన్ని శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు.వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం నీరు విడుదల,వంతెనలు,రోడ్ల స్థితి వంటి అంశాల రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు.అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు అన్ని సేవల టోల్ ఫ్రీనంబర్ల సమాచారం ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పారిశుధ్య నిర్వహణ,వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఆలయ కమిటీ చైర్మన్

**కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు..**



**నిజాంపేట,డిసెంబర్19(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్,తో పాటు 5గురు వార్డు సభ్యులతోపాటు వివిధ పార్టీలకు చెందిన సుమారు 50మంది శుక్రవారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.అలాగే చల్మెడ వెంకటాపూర్ (కె)గ్రామాలలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని మైనంపల్లి శాలువాతో సన్మానించారు.అలాగే ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందిన సర్పంచి వార్డు సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తను కడుపులో పెట్టి చూసుకుంటామన్నారు. రానున్న రోజుల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో మండలంలోని గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, తిరుమల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,ఎల్లాగౌడ్,సర్పంచ్ లు బొమ్మన మల్లేశం,ముత్యాల సరిత,మాజీ సర్పంచులు నారాయణ నాగరాజు అబ్బారెడ్డి, పెంటయ్య,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చక్రిపురం డివిజన్ పేరు మార్పును నిరసిస్తూ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దిష్టిబొమ్మ దహనం





**ఉప్పల్,డిసెంబర్19(సూర్యరేఖ)** చక్రిపురం డివిజన్ పేరును కుషాయిగూడ డివిజన్గా మార్చినందుకు నిరసనగా చక్రిపురం చౌరస్తా వద్ద స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి దిష్టి బొమ్మను దహనం చేసి 20కాలనీల వాసులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ...చక్రిపురం డివిజన్ గా ప్రభుత్వం ప్రకటించింది కానీ మా 20కాలనీలో మనోభావాలు దెబ్బతీసి స్థానిక కార్పొరేటర్లు శ్రీదేవి చక్రిపురం డివిజన్ వ్యతిరేకించి కుషాయిగూడ డివిజన్ గా మార్చాలని అధికారులకు వినతిపత్రం అందజేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మా ఓట్లతో గెలిచి మమ్ములను కించపరుస్తుందని పేర్కొన్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డివిజన్ పేరు మార్పుపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చక్రిపురం సంక్షేమ సంఘం నాయకులు,టీచర్స్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు,సోనియాగాంధీ ఫేజ్ 1పేస్టు సంక్షేమ సంఘం నాయకులు సీతారామకాలనీ సంక్షేమ సంఘం నాయకులు గాంధీనగర్ సంక్షేమ సంఘం నాయకులు మారుతికాలనీ వెలోరే అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట..!

**ఒలింపిక్స్ పథకాలే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి కృషి**

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,డిసెంబర్19(సూర్యరేఖ)**రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజా పాలనలో క్రీడల అభివృద్ధితో పాటు క్రీడాకారులకు కావాల్సిన ప్రోత్సాహాన్ని కూడా అందిస్తుందన్నట్టుగా చెప్పారు.ఇండియన్ నేవీడే సెలబ్రేషన్స్ లో భాగంగా ఎస్ఎస్ఎస్ యువసేన ఆధ్వర్యంలో నాచారం సీడీస్ బిల్డింగ్ లో 5వ కబడ్డీ పోటీలను పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు సీఎం రేవంత్ రెడ్డి కావాల్సిన ప్రోత్సాహం అందిస్తూ కావాల్సిన విధంగా తీర్చి దిద్దుతున్నారన్నారు. కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్,కృష్ణారెడ్డి, ప్రకాష్ రెడ్డి,హెచ్ఆర్ మోహన్,రామ్ రెడ్డి,నందికొండ కొండ శ్రీనివాస్ రెడ్డి,సెంట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి,ఇందిర స్కూల్ ప్రిన్సిపాల్ అన్వర్,రమణ రెడ్డి,నర్సింగ్ రావు,స్వామి,రమేష్ గౌడ్,వీరాజు,రాజు రెడ్డి,నూతల కంటి రాజు మహేష్ యాదవ్,కృష్ణ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి నెమలి కొండ సునీల్ రెడ్డి, మహమ్మద్ అజీమ్ శ్రీమంత్ గౌడ్,గొల్లం నరేష్,జి. రాకేష్,జి.క్రాంతి కుమార్,సిహెచ్ నరేష్, రాజశేఖర్, సాహిద్, షరీఫుద్దీన్,ప్రవీణ్ గౌడ్, మధుగౌడ్,నర్సింగ్ రావు టోనీ ఫ్రాన్సిస్,రేవంత్,ఉమా,చందు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్మికులకు దుప్పట్లు పంపిణీ

**పారిశుద్ధ్య కార్మికులు మట్టిలో మాణిక్యాలు..**

**ఉప్పల్ ఉప కమిషనర్ జి.రాజు**




**ఉప్పల్,డిసెంబర్19(సూర్యరేఖ)** తెల్లవారుజామున లేచి రోడ్లు ఊడ్చుతూ నగర ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికులు నిజంగా వీర జవాన్లు,వీర వనితలని ఉప్పల్ ఉప కమిషనర్ జి.రాజు అన్నారు.వారు తమ పిల్లలకు మంచి విద్యనందించి ఉన్నత స్థాయికి తీసుకెళ్తూ ఉప కలెక్టర్ స్థాయికి కూడా చేర్చుతున్నారని ప్రశంసించారు.ఉప్పల్ ఆదర్శనగర్ జర్నలిస్టు కాలనీలో స్నేహపురి సింహ సేవా సంఘం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సికింద్రాబాద్ ప్రాంతంలో ఒక పారిశుద్ధ్య కార్మికురాలు ఉదయం ఉద్యోగం చేస్తూ,సాయంత్రం పిల్లలకు విద్యాబోధన చేయడం అభినందనీయమని అన్నారు.అలాగే ఖమ్మం మున్సిపాలిటీలో మరో కార్మికురాలు ఆరోగ్యం సరిగా లేకున్నా తన కుమారుడిని ఉన్నత చదువులు చదివించి ఉప కలెక్టర్గా తీర్చిదిద్దిందని పేర్కొన్నారు. ఇటువంటి వారు మట్టిలో మాణిక్యాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ సింహసేవా సంఘం సభ్యుడు మనోహర్ రాజు, సంఘ అధ్యక్షులు శ్రీధర్ కార్యదర్శి అనిల్ కుమార్, దర్శకులు పుల్లారావు సుధాకర్ రెడ్డి,సుబ్బారావు, ఎ.వి.ప్రసాద్ సదానందం మహేశ్,జార్జ్,కళ్యాణ్తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.


# చిల్కానగర్ డివిజన్ ను సపరేట్ చేయాలి

**జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన పతినిధులు**



**ఉప్పల్,డిసెంబర్19(సూర్యరేఖ)**చిలుకానగర్ డివిజన్ లో అజ్మత్ నగర్ కాలువ నుంచి కావేరినగర్ కాలువరెడ్డి స్మశాన వాటిక వరకు కాలువ హద్దుగాను చిలుకానగర్ సపరేట్ డివిజన్ గా చేయాలని కోరుతూ చిలుకానగర్ ప్రజలు,కుల సంఘాలు,యూత్ సభ్యులు జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డితో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి ఈ విషయమై చర్చించారు.జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.చిలుకానగర్ పేద, మధ్యతరగతి ప్రాంతమని సపరేటు డివిజన్ గా చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి,కుల సంఘాల ప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి,జల్లి మోహన్,కొంపల్లి రాజు పాల్గొన్నారు.

## నేడు ఏరియా స్థాయి వెల్ బేబిషో..



**మందమర్రి,డిసెంబర్19 (సూర్యరేఖ)** సింగరేణి ఆవిరావే దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 20వ తారీఖు(శనివారం) స్థానిక కేకే డిస్పెన్సరీలో ఏరియా స్థాయి వెల్ బేబీషో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సింగరేణి ఏరియా డిజిఎం పర్సనల్ గాజర్ల అశోక్ తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...ఏరియాలోని సింగరేణి కార్మికుల 0 నుండి 5 సం,, లోపు పిల్లలు పోటీలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. పోటీలో పాల్గొనే వారు డిస్పెన్సరీలో ఉదయం 10 గంటలలోపు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.పేర్ల నమోదు వయసు ధ్రువీకరణ వాక్సీన్ కార్డు వెంట తీసుకురావాలని కోరారు.

## ఎన్నికల్లో ఓడిపోయిన వారు అధైర్య పడొద్దు

**అండగా నేనుంటా**

**సర్పంచ్ ల అభినందన సభలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**



**ఖమ్మం,డిసెంబర్19(సూర్యరేఖ) :** ఎన్నికల్లో ఓటమి చెందిన వారు అధైర్య పడొద్దని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు.కల్లూరు మండలంలో 23 పంచాయితీలకు 12 పంచాయితీలు గెలిచామని ఆయన ధైర్యం చెప్పారు.ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..నిప్పు తొక్కిన కోతిలా సత్తుపల్లి కాంగ్రెస్ నాయకుడు రెచ్చిపోయాడన్నారు.మీకు ఇళ్ళు రాదు,రేషన్ కార్డు రాదు అంటూ బెదిరించాడని వివరించారు.ఇదేనా నీ రాజకీయమని ప్రశ్నించారు. రాయలసీమ ఫ్యాక్షన్ ను తలపించే విధంగా ప్రవర్తించాడన్నారు.అధికార దుర్వినియోగం చేసి ప్రజలను భయబ్రాంతులకు గురించేసే విధంగా దిగజారాడన్నారు.మనం రాజకీయాలకు అతీతంగా అందరికీ అందించామన్నారు.ప్రచార రథం ఎక్కి తమ అభ్యర్థి గెలిస్తేనే సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి,ఎన్నికలు అవగానే గెలిచిన అభ్యర్థులను మా వాళ్ళే అనేంతగా దిగజారారన్నారు.ఎవరెన్ని చేసినా నియోజకవర్గం లో 40% మన అభ్యర్థులే గెలిచారన్నారు.రాబోయే కాలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ మున్సిపల్ ఎన్నికల్లో ఖచ్చితంగా గులాబి జెండా ఎగరెద్దామన్నారు.ఇప్పటికైనా బెదిరింపు రాజకీయాలు కాకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో నడుచుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.గెలిచిన సర్పంచ్ లు విజయగర్వంతో కాకుండా నిరంతరం ప్రజా సేవలో ఉండాలని అన్నారు.ఓడిపోయిన వారు అధైర్యపడవద్దు మీకు అండగా ఉంటానని అభయమిచ్చారు.

## గ్రామ ప్రజలు ఆశీర్వదించారు అభివృద్ధి చేస్తాను

**నూతన సర్పంచ్ రవీందర్**

**లక్ష్మీపురం గ్రామ నూతన సర్పంచిగా పట్టబద్రుడు భూక్య రవీందర్**



**ఖమ్మం,డిసెంబర్19(సూర్యరేఖ) :** కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం, కొత్త బోడుమల్లి (రాళ్ల బంజారా) ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి,సర్పంచ్ గా ఎన్నికల్లో గెలుపొంది సర్పంచ్ భూక్యా రవీంద్రబాబు పాలకమండలి ఏర్పరచుకోవడం జరిగిందన్నారు.ఉప సర్పంచ్ భూక్యా కృష్ణ,వార్డు సభ్యులను,సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి,దయానంద్ శాలువాతో ఘనంగా సత్కరించి గ్రామ అభివృద్ధికి నిరంతరం సర్పంచి పాలకమండలి కృషి చేయాలని అన్నారు.గ్రామపంచాయతీకి మా ద్వారా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కళ్యాణపు సైదులు,గ్రామ కమిటీ అధ్యక్షులు గుగులోతు రాంబాబు,గుగులోతు కృష్ణ,భూక్యా లాల్ సింగ్,శంకర్,రవికుమార్ కుమార్,నాగేశ్వరరావు,వాచ్చా ప్రభాకర్ రెడ్డి,వీరేంద్రబాబు,గ్రామ ప్రజలు నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

# రాజకీయంగా అండగా ఉంటాం

## సౌజన్య,స్వాతిలకు ఫోన్ కాల్ ద్వారా భరోసానిచ్చిన దగ్గుపాటి పురందేశ్వరి,పరిటాల సునిత,లు








**రాజేంద్రనగర్,డిసెంబర్19(సూర్యరేఖ)**రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ప్రాంతంలో నూతనంగా హైదర్ గూడ డివిజన్ కావడంతో మహిళా రిజర్వేషన్ వస్తే బరిలో ఉండాలని ఆంధ్రప్రదేశ్ నుంచి దగ్గుపాటి పురందేశ్వరి,పరిటాల సునీత హైదర్‌గూడకు చెందిన సౌజన్య,స్వాతి,లకు ఫోన్ లో సూచించారు.శుక్రవారం ఫోన్ కాల్ చేసి సౌజన్య,స్వాతి,లతో విడివిడిగా మాట్లాడి ప్రస్తుత రాజకీయాలలో క్రియాశీలకంగా ఉండాలని సూచించారని వారు వివరించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ...రాజకీయంలో ముందుకు వెళ్లాలని,రాజకీయంగా సౌజన్య,స్వాతి,లకు అండగా ఉంటామని తెలిపారు.స్థానికంగా ఉన్న ఓటర్లను ఏ విధంగా ఎడ్యుకేట్ చేయాలో సంప్రదించాలో వివరించారు.రాజకీయంలో మహిళలు ముందుకు వెళ్లాలి,అందుకు అండ ఎప్పటికీ ఉంటుందని,అదేవిధంగా ప్రజల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలని దాదాపుగా గంట పాటుగా ఫోన్ సంభాషణ చేశారు.రాజకీయంలో అండ అవసరమని కోరడంతో పాటు వాళ్లకి సహకరించాలని స్వాతి,సౌజన్య,ల కుటుంబ సభ్యులు పరిటాల సునీత,దగ్గుపాటి పురందేశ్వరితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులతో కూడా చర్చించారు.దానితో పురందేశ్వరి,పరిటాల సునీత మహిళలు కాబట్టి తమ వంతు సహాయంతో పాటు అవగాహన కూడా తెలుపుతామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.రాయలసీమ ప్రాంతం నుంచి హైదరాబాద్ కు గ్రేటర్ ఎన్నికల రాజకీయం హడావిడిగా మొదలైందని వివరించారు.ఈ సందర్భంగా సౌజన్య, స్వాతి,లు మాట్లాడుతూ... పరిటాల సునీత దగ్గుపాటి పురందేశ్వరి స్ఫూర్తితోనే రాజకీయంలో వస్తామని సౌజన్య స్వాతి వాళ్ల అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు.హైదరాబాద్ లో ఉంటున్న రాయలసీమకు సంబంధించి సంఘాలు ప్రాంతానికి సంబంధించిన నాయకులు కూడా పూర్తిగా మద్దతు ఇవ్వాలని,ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ ప్రాంతంలో ఎక్కడ అవకాశం వచ్చినా పోటీ చేయాల్సిందే అని ఇప్పటికే పూర్తిగా మద్దతు పలుకుతున్నామని తెలిపినట్లు వివరించారు.ఎస్సీజనరల్ వచ్చిరా సరే కుటుంబ సభ్యులను బరిలో పెట్టే ముందుకు వెళ్లాలని వివరించారు.ముందుగా ప్రజలలో ఉండాలని,అదేవిధంగా ఎప్పుడు ప్రజలకు సహాయ సహకారంగా ముందుకు నడవాలని ప్రతి సమస్యపై కూడా స్పందించే విధంగా అందుబాటులో ఉండాలని పలు విషయాలని ఆంధ్రప్రదేశ్ మంత్రులు,తెలంగాణలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రులు,కేంద్ర మంత్రులు సహాయ సహకరాలు ఉండే విధంగా చూస్తామని,ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రభుత్వంలో ఉన్న మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు ఫోన్ సంప్రదింపుల చేస్తున్నారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ఓటర్లను కూడా ఏ విధంగా సంప్రదించాలో ఆలోచిస్తామన్నారు. రాజకీయంలోకి తమకు అండగా ఫోన్ మాట్లాడినందుకు ధైర్యం నింపినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు.పరిటాల సునీత దగ్గుపాటి పురంధేశ్వరికి ధన్యవాదాలు తెలిపారు.


# క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి





రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**శంషాబాద్,డిసెంబర్19(సూర్యరేఖ)**తెలంగాణ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శుక్రవారం శంషాబాద్‌లోని రాళ్లగూడలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థుల కోసం జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జిల్లా సాయి క్రీడా పోటీలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు.ఆటలు శారీరక దృఢత్వాన్ని ఇవ్వడమే కాకుండా క్రమశిక్షణను, గెలుపోటములను సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇలాంటి రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్య,క్రీడల్లో ప్రోత్సాహాన్ని అందిస్తోందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకుని రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన




అన్నారు. విద్యార్థులు ఈ పోటీల్లో కేవలం గెలవడమే కాకుండా ప్రతిభను చాటుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని క్రీడల వల్ల విద్యార్థులు విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనడమే సగం విజయమని,ఈ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపొందిన బహుజనులకు అభినందనలు తెలిపిన ఉల్లిగుండం నర్సింహులు

**దామరగిద్ద,డిసెంబర్19(సూర్యరేఖ) :** గ్రామపంచాయతీల్లో సర్పంచ్ లు,ఉపసర్పంచులు,వార్డ్ సభ్యులుగా విజయం సాధించిన బీసీ బిడ్డలకు తెలంగాణ బీసీ కులాల అసోసియేషన్ దామరగిద్ద మండలం గ్రామం ఉల్లిగుండం నరసింహులు పల్లె బండ మహేష్ అభినందనలు తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధి సమగ్ర పురోగతికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.అలాగే ఈ ఎన్నికల్లో విజయం సాధించలేకపోయినా బహుజన సోదరులు నిరుత్సహా పడకుండా ప్రజాస్వామ్య తీర్పును గౌరవంగా అంగీకరించి,గ్రామ అభివృద్ధి కోసం సహకారం చేయాలని కోరారు.సమాజం బలపడటానికి బీసీ హక్కుల సాధనకు కలిసి కట్టుగా ముందుకు సాగుదామన్నారు.

## లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి..



**రామాయంపేట,డిసెంబర్ 19(సూర్యరేఖ)** ఈనెల 21న జరగనున్న జాతీయ మెగాలోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం రామాయంపేట ఎస్సై బాల రాజ్ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన ఇరు పక్షాల సమ్మతితో సులభంగా సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందన్నారు. దీర్ఘకాలంగా న్యాయస్థానంలో ఉన్నటువంటి కేసులు రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల తగాదాలు భూవివాదాలు,కుటుంబ సమస్యలు సంబంధించిన తదితర కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీ పడదగ్గ కేసులను పరిష్కరించి కక్షిదారులకు సత్వర న్యాయం చేయడం జరుగుతుందన్నారు. అనవసరమైన కేసులు పెట్టుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బును వృథా చేసుకోవద్దని సూచించారు.ఈ అవకాశాన్ని మండల కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియపరచారు.

## రామయంపేటలో అంగరంగ వైభవంగా అయ్యప్ప పుష్కర బ్రహ్మోత్సవాలు..

**వేలాది సంఖ్యలో రానున్న భక్తులు..**
**ఆకట్టుకోనున్న కేరళ వాయిద్యం..**
**ఆకర్షించనున్న'ఆరట్టు'ఊరేగింపు..**
**మూడు రోజులపాటు వైభవోపేతంగా వేడుకలు..**



**రామాయంపేట,డిసెంబర్19(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో మూడు రోజులపాటు పుష్కర బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా సాగనున్నాయి.మునుపెన్నడూ తరించని రీతిన భారీగా తరలివచ్చే భక్తుల నడుమ అంగరంగ వైభవంగా జరిగే"ఆరట్టు"ఊరేగింపు ఆకట్టుకోనుంది.ఆది,సోమ,మంగళవారం వేడుకల్లో వేలాదిగా భక్తులు తరలి రానుండగా..కేరళ వాయిద్యం ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. ఇప్పటికే ఉత్సవాల కోసం ఆలయాన్ని చక్కగా ముస్తాబు చేశారు. రంగురంగుల వీధి దీపాల నడుమ అయ్యప్ప ఆలయం వెలుగు జిలుగులను సంతరించుకుంది.ఇక ఈ మూడు రోజుల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యేలు పద్మదేవేందర్ రెడ్డి,మైనంపల్లి హనుమంతరావు,బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంటారెడ్డి తిరుపతిరెడ్డి, టీపిసిసి కార్యదర్శి సుప్రభాతారావుతో పాటు బిజెపి జిల్లా,స్థానిక ప్రముఖులు వేడుకల్లో పాలు పంచుకోనున్నారు.

## రేపు గిరిజన ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక..



**మందమర్రి,డిసెంబర్19 (సూర్యరేఖ)** సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం మందమర్రి ఏరియా బ్రాంచ్ కు కమిటీ ఎన్నికలను ఈనెల 21న (ఆదివారం)స్థానిక సీఈఆర్ క్లబ్ లో నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకోబోతున్నట్లు ప్రస్తుత గిరిజన ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఆంగోత్ రవినాయక్,సెంట్రల్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు వాంకుదోత్ శివలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎన్నికలకు ప్రత్యేక ఆహ్వానితులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోళ్ళ రమేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య కృష్ణమూర్తిలు హాజర వుతారని వారు తెలిపారు. ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి గిరిజన ఉద్యోగులందరూ హాజరై నూతన కమిటిని ఎన్నుకోవాలని వారు కోరారు.

# గుడుంబా అరికట్టాలి.. కుటుంబాలను కాపాడాలి...

**ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు విన్నపం**

**బిజెపి న్యాయవాది కొయ్యల ఏమాజి**

**బెల్లంపల్లి,డిసెంబర్19(సూర్యరేఖ)** విచ్చల విడిగా అక్రమంగా తయారు చేస్తున్న గుడుంబాను అరికట్టాలని,ప్రజల ప్రాణాలు కాపాడాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, న్యాయవాది కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. వేమనపల్లి మండలం భుయ్యారం గ్రామంలో గుడుంబా తయారీ దారులు విచ్చల విడిగా తయారు చేయడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం భుయ్యారం గ్రామ గుడుంబా నిషేధ కమిటీ అధ్యక్షురాలు ముడిమడుగుల లావణ్య ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ఏమాజి,దుర్గం ఎల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా



ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ...గ్రామంలో గుడుంబా వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. చాలా మంది రోగాల బారిన పడుతున్నారని అన్నారు.గుడుంబా తాగి చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు.గుడుంబా అరికట్టడానికి ప్రత్యేక చర్యలు



తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన ఆయన తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుర్గం ఎల్లయ్య,మహిళా అధ్యక్షురాలు ముడిమడుగుల లావణ్య,ఈశ్వరి,రాజేశ్వరి, బుచక్క లక్ష్మి,రామక్క సత్తక్క,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం కండి..!





**కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్ నియోజకవర్గంలో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్న పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,డిసెంబర్19(సూర్యరేఖ)** జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధం కావాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా మనమంతా సిద్ధంగా ఉండాలని పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ లోని మీర్ పేట్-హెచ్ బీకాలనీ డివిజన్ లో గురువారం జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన మొదలయ్యాక ఉప్పల్ నియోజకవర్గానికి నిధుల వరద ప్రారంభమైంద న్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఉప్పల్ నియోజకవర్గానికి నిధులురాక అభివృద్ధి జరగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు.కానీ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులకు ఢోకా లేకుండా పోయిందన్నారు. పార్టీ కార్యకర్తలు,నాయకులు కాలనీలలో విస్తృతంగా తిరుగుతూ ప్రజా సమస్యలు గుర్తించి తన దృష్టికి తేవాలని సూచించారు. ఎలాంటి సమస్య అయినా పరిష్కరించేందుకు ఎన్ని కోట్ల నిధులైన నియోజకవర్గానికి తెచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని కార్యకర్తలకు పరమేశ్వర్ రెడ్డి వివరించారు.పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమైందన్నారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించిందన్నారు.అతి త్వరలో జిహెచ్ఎంసి లో జరిగే ఎన్నికలలోను ఇంతకంటే మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశం ఉందని,ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలేపాక అంజయ్య,శ్రీనివాస్ ముదిరాజ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీత రామ్ రెడ్డి,విట్టల్ నాయక్,శ్రవణ్ రెడ్డి,రాయని ఉదయ్ కిరణ్,సురేష్ గౌడ్,కృష నాయక్,మల్లేష్ కాంతరావు,రాజేష్,ఆటో శ్రీను, యదన్న,రహీముదిన్,శ్రవణ్ గౌడ్ సుబ్బు అనిల్, సమ్మయ్య,బెస్త రమేష్ అప్పారావు,వేణు, మల్లికార్జున్,శ్రీకాంత్ గుప్త,వెంకట్,బాబు,రాజేష్, హర్ష,నాగరాజు,రమేష్,సునీత రామాలక్ష్మి రాణి స్వర రజిత ఎల్లమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

# సివిల్ సర్వీసెస్ ధ్యేయంగా ఉద్యాన విద్యార్థులు ఎదగాలి

**ఉద్యోగుల మానసిక వికాసానికి క్రీడలు దోహదం..**

**రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్**








**రాజేంద్రనగర్,డిసెంబర్19(సూర్యరేఖ)** ఉద్యాన విద్యార్థులు సివిల్ సర్వీసెస్ సాధించడమే ధ్యేయంగా పోటీ పరీక్షలలో రాణించాలని తద్వారా దేశానికి అత్యున్నత సేవ చేసే భాగ్యం కలుగుతుందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం మొదటి బోధన, బోధనేతర సిబ్బంది రాష్ట్రస్థాయి ఆటల పోటీలు, సాంస్కృతిక,వైజ్ఞానిక పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఉద్యాన కళాశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు,లైబ్రరీ కావలసిన ఇతర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ముఖ్యమంత్రితో నివేదిస్తామని అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా ప్రయత్నిస్తానని శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ చెప్పారు. దైనందిన ఉద్యోగ విధులలో బాగా రాణించేందుకు ఆటల, పోటీలు దోహదం చేస్తాయని అన్నారు.విధి నిర్వహణలో సతమతమయ్యే ఉద్యోగులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఒత్తిడిని జయించే మార్గాలు సైతం ఉద్యోగ వృత్తిలో భాగమేనని ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి తెలిపారు.జన విశ్వవిద్యాలయం పూర్తిస్థాయి తెలంగాణ రైతు సేవలో నిమగ్నమై ఉందని,విద్య,విస్తరణ,పరిశోధన ద్వారా రాష్ట్ర రైతులు,ప్రజలకు అత్యంత చేరువవుతుందని వర్సిటీ వైస్ ఛాన్సర్ రాజిరెడ్డి అన్నారు. ప్రొఫెషనల్ ప్లేయర్స్ కి ఏమాత్రం తగ్గకుండా వర్సిటీ సిబ్బంది అన్ని అంశాల్లో పోటీ పడ్డారని డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జే. చీనా అన్నారు. అనంతరం క్రికెట్, వాలీబాల్ బ్యాట్మెంటన్,ఇతర వ్యక్తిగత పోటీలలో విన్నర్స్ రన్నర్స్ బోధన,బోధనేతర సిబ్బందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎన్.శ్రీనివాసన్ యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ ఎం.రాజశేఖర్ రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రశాంత్, ప్రొఫెసర్ పెడిగం సైదయ్య,డాక్టర్ వీణ జోషి ప్రీతంగౌడ్,పోతరాజు యాదయ్య, చెంచు రామయ్య సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.


## నేటి నుంచి రైతులు,డీలర్లు ఫర్టిలైజర్ (యూరియా) బుకింగ్ అప్ ద్వారానే యూరియాని కొనుగోలు చేయాలి..

**జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్**



**రామాయంపేట,డిసెంబర్19(సూర్యరేఖ)** రామాయంపేట వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయాన్ని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ సందర్శించి మొబైల్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ పై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈనెల 20వ తేదీ శనివారం నుంచి యూరియా అప్ ను లైవ్ చేయడం జరుగుతుంది.మీ మొబైల్ ను ఉపయోగించి మీ ఇంటి నుండే యూరియా బుకింగ్ అప్లికేషన్ సులభంగా లాగిన్ అవ్వొచ్చు.. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్నా యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాక్ ను ఎవరైనా తనిఖీ చేయవచ్చు..యూరియా బుకింగ్ ను పూర్తి చేయడానికి పట్టా భూయజమానులు రోఫర్ పట్టాదారులు నాన్-పట్టా /ఎన్డీఎస్ రైతులు,కౌలుదారులు మాత్రమే అర్హులు. మీ గుర్తింపును నిర్ధారించడానికి మరియు బుకింగ్ ను సురక్షితం చేయడానికి మీ పిపిబితో లింక్ చేయబడిన మొబైల్ నంబర్ కు ఒక వన్ టైం పస్వర్డ్ (ఓటీపీ) పంపబడుతుంది.రిటైలర్లు నివేదించిన రియల్ టైం స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చు.మీ బుకింగ్ విజయవంతంగా పూర్తయిన తరువాత మీ రెఫెర్న్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతున్నది.మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీరణం ఆధారంగా బుక్ చేసుకోడానికి అందుబాటులో ఉన్నా యూరియా బ్యాగుల సంఖ్యా స్వయంచాలకంగా నిర్ణయించబడుతుందనీ జిల్లా వ్యవసాయ అధికారి శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు.

## హైదర్‌గూడ శ్రీనల్లపోచమ్మ దేవాలయంలో అమావాస్య పూజలు..



**రాజేంద్రనగర్,డిసెంబర్19(సూర్యరేఖ)** వేదపండితుల మంత్రోచరణల మధ్య శుక్రవారం హైదర్‌గూడలోని శ్రీనల్లపోచమ్మ దేవాలయంలో అమావాస్య పూజలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చనలు, అభిసేకం చేసి అమ్మవారికి పూలు,న పండ్లు,నూతన వస్త్రాలను సమర్పించారు. అనంతరం దాత గోదెల చంద్రయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ పూజల్లో దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడికి యూత్ కాంగ్రెస్ ఘన సన్మానం..



**రామాయంపేట,డిసెంబర్19(సూర్యరేఖ)** రామాయంపేట యూత్ కాంగ్రెస్ యువ నాయకుల ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు చింతల స్వామిని మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో చింతల స్వామి తన సేవలను నిరంతరం కొనసాగించాలని ఆకాంక్షించారు.పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వం కీలకంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అధ్యక్షుడు చింతలస్వామి మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పట్టణ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.యూత్ కాంగ్రెస్ నాయకుల సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డమైన నరేష్, పోచమ్మల భాను,చిలుక విరాట్,అక్కల నరేందర్, చిలుక సాయికృష్ణ,చింతల నవీన్,చిలుక సురేష్, సంతోష్,రవితేజ,చింటూ,దేవుని నరేష్,చింతల నరేష్ (యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి) తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట..!








**ఒలింపిక్స్ పథకాలే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి కృషి**
**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,డిసెంబర్19(సూర్యరేఖ)** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో నడుస్తున్న ప్రజా పాలనలో క్రీడల అభివృద్ధితో పాటు క్రీడాకారులకు కావాల్సిన ప్రోత్సాహాన్ని కూడా అందిస్తుందన్నట్టుగా చెప్పారు.ఇండియన్ నేవీడే సెలబ్రేషన్స్ లో భాగంగా ఎస్ఎస్ఎస్ యువసేన ఆధ్వర్యంలో నాచారం సీడీస్ బిల్డింగ్ లో 5వ కబడ్డీ పోటీలను పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు సీఎం రేవంత్ రెడ్డి కావాల్సిన ప్రోత్సాహం అందిస్తూ కావాల్సిన విధంగా తీర్చి దిద్దుతున్నారన్నారు.కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్ కృష్ణారెడ్డి, ప్రకాష్ రెడ్డి,హెచ్ఆర్ మోహన్, రామ్ రెడ్డి,నందికొండ కొండ శ్రీనివాస్ రెడ్డి,సెంట్ జాన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి,ఇందిర స్కూల్ ప్రిన్సిపాల్ అన్వర్,రమణ రెడ్డి,నర్సింగ్ రావు స్వామి రమేష్ గౌడ్,వీరాజు,రాజు రెడ్డి,నూతల కంటి రాజు,మహేష్ యాదవ్,కృష్ణ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి,నెమలి కొండ సునీల్ రెడ్డి, మహమ్మద్ అజీమ్,శ్రీమంత్ గౌడ్,గొల్లం నరేష్,జి. రాకేష్ జి.క్రాంతి కుమార్,సిహెచ్ నరేష్ రాజశేఖర్, సాహిద్,షరీఫుద్దిన్,ప్రవీణ్ గౌడ్, మధుగౌడ్ నర్సింగ్ రావు,టోనీ ఫ్రాన్సిస్ రేవంత్ ఉమా,చందు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నాడో నియోజకర్గ ప్రజలకు చెప్పాలి

**ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్..**
**స్పీకర్ నిర్ణయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు..**
**మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్**



**రాజేంద్రనగర్,డిసెంబర్19(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఏ పార్టీలో ఉన్నాడో తేల్చి చెప్పాలని నియోజకవర్గ ప్రజలతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి రుజువులు లేదంటూ స్పీకర్ తేల్చడంతో నియోజకవర్గ ప్రజల్లో మరింత అనుమానం మొదలయింది.శుక్రవారం మాజీ కౌన్సిలర్,మైలార్ దేవులపల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేను నిలదీశారు. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ. స్పీకర్ నిర్ణయంతో నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కాదని బహిర్గతమయిందన్నారు.మరి ఎమ్మెల్యే ప్రస్తుతం ఏ పార్టీలో ఉన్నారనే విషయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చెప్పిన తీర్పుల స్ఫూర్తిని పట్టించుకోకుండా..కేవలం ఇక్కడి కాంగ్రెస్ పార్టీ ఒత్తిడికి తలొగ్గి స్పీకర్ నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యకరం.స్పీకర్ తీర్పును భారాస పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది"అని ఎస్.వెంకటేష్ పేర్కొన్నారు.స్పీకర్ నిర్ణయం ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టులాంటిదని,స్వయంగా ఎమ్మెల్యే తాను నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారామని మీడియాకు తెలిపారని,అయినా స్పీకర్ మాత్రం పార్టీ మారలేదని చెప్పడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.దమ్ముంటే కారు గుర్తు మీద గెలిచిన మీరు వెంటనే రాజీనామా చేసి,ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని డిమాండ్ చేశారు.తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాను అనుకుంటే ఈనెల 21వ తేదీన కేసీఆర్ అధ్యక్షతన జరిగే సీఎల్పీ ప్లీనరీ సమావేశానికి గులాబీ కండువా కప్పుకొని హాజరుకావాలన్నారు. ఒకవేళ హాజరు కాకపోతే,ప్రజలు ఆయనను పార్టీలో ఉన్నారని ఎలా నమ్ముతారని వారు ప్రశ్నించారు.ఒకవేళ ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లో లేనట్లయితే,వెంటనే తన పదవికి రాజీనామా చేసి మళ్ళీ ప్రజల తీర్పుకోరాలని డిమాండ్ చేశారు. ప్రజలు తమ ఓటు ద్వారా ఇచ్చిన అధికారాన్ని గౌరవించాలని,లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో రాజేంద్రనగర్ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని నీరుగార్చిందని..పార్టీ ఫిరాయింపుల చట్టం పనికిమాలిన చట్టం కాంగ్రెస్ పార్టీ చెప్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ చంపేసిందని విమర్శించారు.

# పేద విద్యార్థులకు అండగా ఉంటాం

**మణికొండ జెడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేసిన ప్రముఖ అడ్వకేట్ సూర్యజెట్టి**





**మణికొండ,డిసెంబర్19(సూర్యరేఖ)** పేద విద్యార్థులు ఉత్సాహంగా చదువుకునేందుకు చొరవ చూపడం జరుగుతుందని ప్రముఖ అడ్వకేట్ సూర్యజెట్టి అన్నారు.మణికొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫైనల్ పరీక్షల నేపథ్యంలో సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం అందించాలనే ఉద్దేశంతో ఆయన స్వయంగా అల్పాహారం ఏర్పాటు చేశారు.గత సంవత్సరం ఈ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 80శాతం పైగా ఉత్తీర్ణత సాధించారని,ఈ సంవత్సరం కూడా తెలుగు ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న మొత్తం 242 మంది విద్యార్థులు తమ సబ్జెక్టుల్లో మరింత పట్టు సాధించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ కు ఆల్ ఇన్ వన్ బుక్స్‌ను ప్రముఖ అడ్వకేట్ సూర్యజెట్టి అందజేశారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి,మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్,నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు,మణికొండ బీజేపీ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి,నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్,మణికొండ మాజీ వార్డ్ మెంబర్ రాజేష్,నాయకులు గంగాధర్ సంతోష్ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు..



**నస్పూర్,డిసెంబర్19(సూర్యరేఖ)** పట్టణంలోని సేయింట్ మేరీస్ పాఠశాల వార్షికోత్సవం 2025 వేడుకలను శుక్రవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ మేత్రాసనం బిషప్ మోస్ట్ రెవరెండ్ జోసెఫ్ థాచాపరంబత్,ప్రత్యేక అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు,గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యతో పాటు సాంస్కృతిక విలువలను పెంపొందిస్తున్న పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు అభినందించారు.ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ జోస్ మణికాథన్ రెవరెండ్ సిస్టర్ బెస్సీ,రెవరెండ్ డాక్టర్ సిస్టర్ మారియా ఆగస్టిన్, రెవరెండ్ ఫాదర్ జేమ్స్ పాల్గొన్నారు.

## గైడెడ్ హార్ట్ ఫుల్ నెస్ ధ్యానాన్ని అనుభవించండి..



**మందమర్రి,డిసెంబర్19(సూర్యరేఖ)** ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21వ తారీఖు రాత్రి 8 గంటలకు,20 నిమిషాల గైడెడ్ హార్ట్ ఫుల్ నెస్ ధ్యానంలో పట్టణానికి చెందిన ప్రతి ఒక్కరూ పాల్గొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ధ్యాన కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ,సెంటర్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్,అభ్యాసకులు శ్రీనివాస్ రెడ్డి,సోమశేఖర్, సదానందం,లు కోరారు.ఒకే ప్రపంచం,ఒకే హృదయం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందిచే నిర్వహించే గైడెడ్ ధ్యాన కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ధ్యానం మానసిక,భావోద్వేగ, శారీరక,ఆధ్యాత్మిక,ఏకాగ్రత అంశాలతో సహా ప్రపంచ మానవాళి శ్రేయస్సుకు ఉద్దేశించిందని పేర్కొన్నారు. ఇది నేటి ఉరుకుల పరుగుల,ఒత్తిడితో కూడిన జీవితంలో ధ్యానం ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు.దీనితో చాలా లాభాలు ఉన్నాయని,మన జీవితాలపై ప్రభావం చూపుతుందనే దాన్ని ఆధునిక శాస్త్రం కూడా ధ్రువీకరిస్తోందని పేర్కొన్నారు.ప్రతి రోజూ ధ్యానం చేస్తే ఒత్తిడి తగ్గుతుందని,మానసిక, శారీరక సంబంధిత కార్యకలాపాలను మెరుగుపరుస్తుందని శాస్త్రీయంగా నిరూపితమైందని మిషన్ సభ్యులు స్పష్టం చేశారు.వసుదైక కుటుంబం (ప్రపంచమంతా ఒకే కుటుంబం)అనే సూత్రాన్ని బలంగా విశ్వసిస్తూ ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ధ్యాన కేంద్రం కృషి చేస్తోందని అన్నారు. అంతర్గత శాంతి,ప్రపంచ సామరస్యాన్ని పెంపొందించడానికి ధ్యానం చారిత్రాత్మక ప్రపంచ కార్యక్రమమని ప్రతి ఒక్కరు ధ్యాన మార్గాన్ని ఆచరించాలని కోరారు.ధ్యాన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన వారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మరిన్ని వివరాలకు గ్రూప్ లో చేరాలని సూచించారు.

## ప్రగతి ధర్మారం గ్రామ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..



**రామాయంపేట,డిసెంబర్19(సూర్యరేఖ)** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముస్కుల సిద్దిరాంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భారీగా కార్యకర్తలు దాదాపు 64మంది మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా సిద్దిరాంరెడ్డి మాట్లాడుతూ... ధర్మారం గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలోకి కార్యకర్తలు చేరడం జరిగిందన్నారు. తాను గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని నా సేవలు ఎల్లప్పుడు గ్రామ ప్రజలకు ఉంటాయన్నారు.నా ఆశయం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడు కట్టుబడి పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కూలిపోయే ఇళ్లలో నివసిస్తున్న నిరుపేదలకు 'ఇందిరమ్మ ఇల్లు' వెంటనే మంజూరు చేయాలి..



**బెల్లంపల్లి,డిసెంబర్19 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని కొన్ని ఇళ్లు కూలిపోయే దశలో ఉన్నాయి.ఈ ఇళ్లలో నివసిస్తున్న అర్హులైన నిరుపేదలు ప్రాణాల ప్రమాదంలో ఉన్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది దృష్టిలో ఉంచుకొని,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న' ఇందిరమ్మ ఇల్లు'లను వీరికి వెంటనే మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్,పట్టణ పౌరసేవ కార్యకర్త బాలసంతోశ్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమేశ్‌కి వినతిపత్రం అందజేశారు.కాంగ్రెస్ నాయకులు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రాణానికి ప్రమాదకరంగా మారిన ఇళ్లలో నివసిస్తున్న లబ్ధిదారులకు కొత్త ఇల్లు పొందే అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకూడదని,ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని,ఇంకా,ఇలాంటి ఇళ్ల పరిస్థితులను పరిశీలించి మరికొన్ని ఆకర్షణీయమైన,నూతన ఇళ్ళను నిర్మించడానికి అవకాశం ఇవ్వాలని వారు తెలిపారు.




## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' టీజర్ రిలీజ్.. ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాక్

మాస్ మహారాజ్ రవితేజ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మాణంలో, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్‌కు పేరున్న దర్శకుడు కిశోర్ తిరుమల ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తుండగా, సినిమా మొత్తం ఎంటర్‌టైన్‌మెంట్‌పై గట్టి ఫోకస్ పెట్టినట్లు ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ చెబుతోంది.ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్, పాటలు రిలీజ్ అయి పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదల చేయగా, ఇది సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. టీజర్ చూస్తే, రవితేజ క్యారెక్టర్ చుట్టూ తిరిగే ఫుల్ టెన్షన్ కామెడీకి సినిమా సిద్ధమవుతోందన్న విషయం స్పష్టంగా తెలుస్తోంది. టీజర్‌లో హీరోకు భార్య ఉండగానే మరో అమ్మాయి జీవితంలోకి రావడం, ఒకరికి తెలియకుండా మరొకరితో ఎలా వ్యవహరించాల్సి వస్తుందో, ఆ క్రమంలో హీరో ఇద్దరి మధ్య ఎలా నలిగిపోతాడో సరదాగా చూపించారు. ఒక చిన్న పొరపాటు నుంచి మొదలయ్యే పరిస్థితులు ఎలా పెద్ద సమస్యలుగా మారతాయన్న పాత సూపర్ హిట్ ఫార్ములాను, రవితేజ స్టైల్ కామెడీ టైమింగ్‌తో కొత్తగా ప్రెజెంట్ చేసినట్లు టీజర్‌లో కనిపిస్తోంది. డబుల్ రోల్ టెన్షన్, అపార్థాలు, దాచిపెట్టే ప్రయత్నాలు, అనుకోని ట్విస్టులతో సినిమా మొత్తం నవ్వులు పూయించబోతుందన్న హింట్ టీజర్ ఇస్తోంది. రవితేజ ఎనర్జీ, కామెడీ టైమింగ్ మరోసారి ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలవబోతుందని అభిమానులు అంటున్నారు. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ పాత్రలు కూడా కథలో కీలకంగా ఉండబోతున్నాయని, ఇద్దరి మధ్య హీరో ఇరుక్కునే సన్నివేశాలు ప్రేక్షకులను బాగా ఎంటర్‌టైన్ చేస్తాయని టీజర్ ద్వారా అర్థమవుతోంది. కిశోర్ తిరుమల గతంలో తెరకెక్కించిన ఫ్యామిలీ డ్రామాలు, రిలేషన్‌షిప్ ఆధారిత కథల అనుభవం ఈ సినిమాకు అదనపు ప్లస్‌గా మారనుంది. సినిమా టెక్నికల్ అంశాల పరంగా కూడా మంచి క్వాలిటీ కనిపిస్తోంది. బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, ఎడిటింగ్, విజువల్స్ అన్నీ టీజర్‌లో బాగానే వర్క్ అయ్యాయి. ముఖ్యంగా కామెడీ సీన్స్‌కు సరైన పేస్ సెట్ చేసిన విధానం సినిమాపై అంచనాలు పెంచుతోంది.'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాను మేకర్స్ సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల చేయనున్నారు. పండుగ సీజన్‌లో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్న ఈ టెన్షన్ కామెడీ ఎంటర్‌టైనర్, రవితేజ కెరీర్‌లో మరో హిట్‌గా నిలుస్తుందేమో చూడాలి.

## ప్రైవేట్ జెట్లలోనే ప్రభాస్ ప్రయాణం.. ఎందుకో తెలుసా..?



బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు నటీనటులు అత్యంత విలాసవంతమైన జీవనశైలిని గడుపుతూ ఉంటారని తెలిసిదే.. వారు "రాజులా జీవించడం" అనే పదబంధానికి నిజంగా ప్రాణం పోసుకుంటారు. వారికి సంబంధించిన ఖరీదైన ఆస్తులు తరచుగా మనల్ని ఆశ్చర్యపరుస్తాయి. కనీసం ఒక్కసారైనా సరే విమానంలో ప్రయాణించాలనే కోరిక ప్రతి సామాన్యుడిలో ఉంటుంది. కానీ, సినిమా నటీనటులకు సొంతంగానే కోట్ల విలువైన ప్రైవేట్ జెట్‌లు కూడా ఉన్నాయి. చిరంజీవి, నాగార్జున, అల్లు అర్జున్, ప్రభాస్, నయనతార వంటి వారికి లగ్జరీ జెట్‌లు ఉన్న విషయం తెలిసిందే. అయినప్పటికీ వీరందరూ ఒక్కోసారి పబ్లిక్ విమానంలోనే ప్రయాణం చేస్తుంటారు. కానీ, ప్రభాస్ మాత్రం ఎప్పుడు కూడా ప్రైవేట్ జెట్లలో ప్రయాణం చేయడానికి ఇష్టపడుతుంటారు. అందుకు సంబంధించి కారణాలు కూడా ఉన్నాయి. ప్రభాస్ వాణిజ్య విమానాల్లో కాకుండా ప్రైవేట్ జెట్లలో మాత్రమే ప్రయాణించడానికి ఇష్టపడతారని సోషల్‌మీడియాలో చర్చ జరుగుతూనే ఉంటుంది. ఈ అంశంలో కొందరు తనని తప్పుగా కూడా అనుకుంటూ ఉంటారు. ఇటీవల, ఒక నిర్మాతను ప్రభాస్ తన టీమ్ కోసం ఖూూకి ప్రైవేట్ జెట్ బుక్ చేయమని అడిగినట్లు వార్తలు వచ్చాయి. అనేక కారణాలు ఊహాగానాలు వచ్చినప్పటికీ, మరికొందరు కొన్ని ప్రధాన అంశాలను తెలిపారు. ప్రభాస్ ఎప్పుడు కూడా ఇతరుల నుంచి ఏదీ ఆశించరు. తన వ్యక్తిగత ప్రయాణాలు ఉంటే అందుకు కావాల్సిన డబ్బు తనే సమకూర్చుకుంటారు. సినిమాకు సంబంధించి ఏదైనా షెడ్యూల్ ఉంటే ఆయా నిర్మాతలు చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది. అంతేకానీ నిర్మాతల చేత అవసరం లేని ఖర్చులు పెట్టించరు అనే మంచి పేరు తనకు ఉంది.

ప్రభాస్ చేతిలో ప్రస్తుతం స్పిరిట్, రాజాసాబ్, సలార్2, కల్కి2 వంటి భారీ చిత్రాలు ఉన్నాయి. అయితే, ఒక్కో చిత్రంలో ఒక్కో గెటప్‌లో ఆయన కనిపించనున్నారు. ఈ కారణం వల్లే తన లుక్‌ను బహిరంగంగా వెల్లడించకూడదని మేకర్స్ సూచిస్తారు. యాదృచ్ఛికంగా పబ్లిక్‌లో ఆయన కనిపిస్తే అతని లుక్‌ను లీక్ చేసి వైరల్ చేస్తారు. గతంలో ఆది పురుష్ విడుదలకు ముందు ప్రభాస్ బహిరంగ ప్రదేశంలో కనిపించగానే కొందరు ఫోటోలు తీసి వైరల్ చేశారు. దీంతో జాతీయ స్థాయి ట్రోలింగ్‌కు దారితీసిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి వాటిని నివారించడానికి, వాణిజ్య విమానాల్లో ప్రయాణం చేసేందుకు ఆయన ఇష్టపడరని సమాచారం. వాస్తవంగా ప్రభాస్ జీవనశైలి ఇతర హీరోలకు భిన్నంగా ఉంటుంది. ఉదార స్వభావంతో పలు సందర్భాల్లో భారీగా విరాళాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎలాంటి విషయంలోనైనా సరే పూర్తిగా రాజీ పడకుండా జీవిస్తారు.




## ధర్మేంద్ర చివరి చిత్రం.. 'ఇక్కీస్' ట్రైలర్ విడుదల


బాలీవుడ్ లెజెండ్ ధర్మేంద్ర ఆఖరి చిత్రం 'ఇక్కీస్' ట్రైలర్ తాజాగా విడుదలైంది. చిన్న వయసులోనే దేశ అత్యున్నత సైనిక పురస్కారం పరమవీర చక్రను అందుకున్న వీరుడు, సెకండ్ లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందుతున్న చిత్రం 'ఇక్కీస్' ఈ బయోపిక్‌లో అరుణ్ ఖేతర్‌పాల్ పాత్రలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నంద నటిస్తుండగా.. దివంగత నటుడు ధర్మేంద్ర, పాతల్ లోక్ నటుడు జైదీప్ అహ్లావత్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. 'అంధాధున్' ఫేం దర్శకుడు శ్రీరామ్ రాఘవన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం మొదట డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అవతార్, ధురంధర్ చిత్రాల వలన వాయిదా పడింది. అయితే ఇప్పుడు ఇదే సినిమాను జనవరి 01 న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి కొత్త ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధం నాటి వాస్తవ సంఘటనలను కళ్లకు కట్టినట్లు చూపించనుంది.

## ఆమిర్ ఖాన్ నిర్మాణంలో క్రేజీ స్పై కామెడీ.. వీర్ దాస్ 'హ్యాపీ పటేల్' ట్రైలర్ చూశారా?"

బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నుంచి వస్తున్న క్రేజీ మూవీ 'హ్యాపీ పటేల్: ఖతర్నాక్ జాసూస్' ఈ సినిమాకు ప్రముఖ స్టాండప్ కమెడియన్ వీర్ దాస్ దర్శకత్వం వహించడంతో పాటు ప్రధన పాత్రలో నటిస్తున్నాడు. 'ఢిల్లీ బెల్లీ' తర్వాత ఆమిర్ ఖాన్ వీర్ దాస్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకులు దీనిపై ఎంతో ఆసక్తిగా ఉన్నారు.. ఈ చిత్రం జనవరి 16న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అమెరికాలో ఉన్న ఒక ఎన్ఆర్ఐ వ్యక్తి తన జీవితంలో అనుకోకుండా గూఢచారిగా మారాల్సి వస్తే ఎదురయ్యే పరిణామాలు ఏంటి అనేది ఈ సినిమా కథ. ట్రైలర్ ఆద్యంతం వీర్ దాస్ మార్క్ కామెడీతో, యాక్షన్ సీక్వెన్స్‌లతో ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ఆమిర్ ఖాన్ మార్క్ ప్రమోషన్ స్ట్రాటజీ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో వీర్ దాస్‌తో పాటు మోనా సింగ్, మిథిలా పాల్కర్, షరీబ్ హాష్మీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ద్వారా చాలా కాలం తర్వాత ఇమ్రాన్ ఖాన్ వెండితెరపై కనిపించబోతుండడం విశేషం.



## 'పుష్ప 2' రికార్డును బ్రేక్ చేసిన 'ధురంధర్'.. నెట్‌ఫ్లిక్స్‌తో భారీ ఓటీటీ డీల్!




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, 'ఉరి' ఫేమ్ ఆదిత్య ధార్ దర్శకత్వంలో రూపొందిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు థియేటర్‌లలో ఈ చిత్రం దూసుకుపోతుండగా.. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులకు సంబంధించి ఒక భారీ డీల్ కుదిరినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకున్నట్లు సమాచారం. తాజా నివేదికల ప్రకారం నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా కోసం ఏకంగా రూ. 285 కోట్లు చెల్లించినట్లు టాక్ నడుస్తోంది. ఇది 'పుష్ప 2' ఓటీటీ డీల్ (దాదాపు రూ. 275 కోట్లు) కంటే ఎక్కువ అని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత, అంటే 2026 జనవరి 30న లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండటంతో, ఈ డీల్ రెండు భాగాలకు కలిపి జరిగిందా లేక మొదటి భాగానికే ఇంత భారీ మొత్తం ఇచ్చారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. డిసెంబర్ 5న విడుదలైన ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. ఫుల్ రన్ ముగిసే సమయానికి రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరుతుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రణవీర్ సింగ్, ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. 'ధురంధర్: రివెంజ్' పేరుతో పార్ట్ 2 వచ్చే ఏడాది మార్చి 19, 2026న విడుదల కానుంది.

## లులూ మాల్ ఘటన తర్వాత హాట్ టాపిక్‌గా మారిన నిధి.. పాత వీడియో వైరల్

నిధి అగర్వాల్‌ఁ గత కొన్ని రోజులుగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన పేరు. ఇటీవల హైదరాబాద్‌లోని లూలు మాల్‌లో 'రాజాసాబ్' సినిమా సాంగ్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమెకు ఎదురైన చేదు అనుభవం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ప్రమోషన్ ఈవెంట్‌కు భారీగా తరలివచ్చిన అభిమానులు నిధి దగ్గరకు చేరుకునేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి అదుపు తప్పింది. కొందరు హద్దులు దాటి ప్రవర్తించడంతో నిధి తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మహిళల భద్రతపై మరోసారి ప్రశ్నలు తెరపైకి వచ్చాయి.

పరిస్థితి తీవ్రతను గమనించిన బాడీగార్డులు వెంటనే రంగంలోకి దిగడంతో నిధిని అక్కడి నుంచి సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిధి అగర్వాల్‌కు సంబంధించిన పాత వీడియోలు, ఇంటర్వ్యూల్లో చేసిన వ్యాఖ్యలు నెట్టింట మళ్లీ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె గతంలో కాస్టింగ్ కౌచ్ అంశంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ, సినిమా పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనేది "రాక్షసి లాంటిదని" పేర్కొన్నప్పటికీ, అది తనకు వ్యక్తిగతంగా ఎదురుకాలేదని చెప్పింది. అలాంటి పరిస్థితి వస్తే చాలా బాధగా అనిపిస్తుందని ఆమె స్పష్టం చేసింది. ఇప్పుడు లూలు మాల్ ఘటన తర్వాత ఆమె అప్పటి వ్యాఖ్యలు మరోసారి వెలుగులోకి రావడంతో, అభిమానులు మరియు నెటిజన్లు నిధికి మద్దతుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం నిధి అగర్వాల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'రాజాసాబ్'లో కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగానే ఆమె లూలు మాల్ ఈవెంట్‌కు హాజరైన విషయం తెలిసిందే. తాజా ఘటన నేపథ్యంలో సెలబ్రిటీ ఈవెంట్లలో భద్రత మరింత కట్టుదిట్టం చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మహిళా నటులు ఎదుర్కొనే ఇబ్బందులపై సమాజం మరింత సున్నితంగా స్పందించాల్సిన అవసరం ఉందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,